


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

అమరావతి ఉద్యమానికి మద్దతు పలికి వస్తున్న బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై వైసీపీ గూండాల దాడిని ఖండిస్తున్నా. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నాయి. అక్కడే ఉన్న పోలీసులు దుండగులను ఎందుకు అడ్డుకోలేదు?

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# టిడిపి విజయ యాత్రలో తొలి అడుగు

మండలి సభ్యులుగా నలుగురు ప్రమాణం

కేంద్ర కార్యాలయంలో పండుగ వాతావరణం

పార్టీ కార్యాలయం నుంచి మండలి వరకు అనుసరించిన పార్టీ శ్రేణులు

నలుగురు ఎమ్మెల్సీలకు చంద్రబాబు అభినందన



ఆంధ్రప్రదేశ్ అధికార పీఠానికి తెలుగుదేశం పార్టీ చేరువ అవుతున్నది. రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి విజయ యాత్రకు మార్గం సుగమమైంది. అందుకు తొలిమెట్టు గా ఎన్నికలలో ఘనవిజయం సాధించిన నలుగురు టిడిపి సభ్యులు శుక్రవారం మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ తూర్పు, రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లు ఘన విజయం సాధించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోటా నుంచి జరిగిన ఉత్కంఠ భరిత పోరులో పంచుమర్తి అనూరాధ గెలుపొందారు. వీరు నలుగురు శుక్రవారం మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు నలుగురి చేత ప్రమాణ స్వీకారం చేయించి. మండలి నియమ నిబంధనల పుస్తకాలు అందజేశారు. శాసనమండలిలో టిడిపి సభ్యులుగా అడుగిడిన నలుగురూ ఉన్నత విద్యావంతులే కావటం విశేషం. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో, ఏ విషయంపై అయినా మంచి అవగాహన కలిగి వుండటంతో పాటు, వాగ్ధాటి, పోరాట పటిమ వున్న నలుగురు మండలిలో అడుగిడటం టిడిపి కి శుభపరిణామం గా చెప్పవచ్చు. పార్టీ అధినేత చంద్రబాబు ఎంపిక చేసిన నలుగురూ ఎన్నికలో విజయం సాధించటంతో పాటు, మండలి ఎన్నికలలో అపజయం అన్నది టిడిపి దరిచేరక పోవటం పట్ల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఇనుమడించింది. రానున్న ఎన్నికలలోనూ ఇదే జోరు కనబర్చగలమన్న ధీమా వ్యక్తం అవుతున్నది. శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి కేంద్ర కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్తరాంధ్ర, రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల నుంచి పెద్ద

## హామీలు గుర్తు చేస్తా.. రోడ్డు మీద నిలబెడతా

- జగన్‌కు నారా లోకేష్ హెచ్చరిక



- యువగళం దెబ్బకి వారానికోసారి ఢిల్లీ పయనం
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ గళం ఆగదు
- అభివృద్ధి నిల్లు.. అప్పులు ఫుల్లు
- స్టడీ సర్కిల్స్ పునఃప్రారంభిస్తాం
- పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం
- పైదిండి బహిరంగ సభలో నారా లోకేష్ వెల్లడి

పాదయాత్రలో ముద్దులు పెట్టి పారిపోతే నేను ఊరుకోను. ఊరూరా తిరిగి ప్రతి హామీ గుర్తుచేసి రోడ్డు మీద నిలబెడతా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్ ను హెచ్చరించారు. ఉదయగిరి ఎంఎల్ఏ రోడ్డుమీద కుర్చీ వేసుకొని కూర్చొని దమ్ముంటే రా తేల్చుకుందాం అంటూ జగన్ కు సవాల్ విసిరారు. ఈ ఒక్క ఉదాహరణ చాలు జగన్ పని అయిపోయింది అని చెప్పటానికి అని లోకేష్ పేర్కొన్నారు.




యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం పైదిండి వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. లక్ష్మి నరసింహ స్వామి కొలువైన ప్రాంతం రాప్తాడు.పెన్నా నది రాష్ట్రంలోకి ప్రవేశించే పవిత్ర ప్రాంతం ఇది. బంగారు గనులు, బంగారం లాంటి మనుషులు ఉన్న ప్రాంతం రాప్తాడు. భూస్వాముల ఆదీనంలో ఉన్న భూముల్ని పేదలకు పంచారు పరిటాల శ్రీరాములు. ఫ్యాక్షన్ కి ఫుల్ స్టాప్ పెట్టడంతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న మహిళలకు రక్షణ కల్పించింది పరిటాల రవీంద్ర. పరిటాల రవీంద్రను గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దింది ఈ రాప్తాడు ప్రాంతం. ఎంతో చరిత్ర ఉన్న రాప్తాడులో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అని లోకేష్ పేర్కొన్నారు. జగన్ ది పరదాల యాత్ర... మీ లోకేష్ ది ప్రజా యాత్ర. ఏ తప్పూ చెయ్యలేదు కాబట్టే నేను ధైర్యంగా కాలర్ ఎగరేసి తిరుగుతున్నాను. తప్పుడు మార్గంలో వెళ్తున్నాడు కాబట్టే ముప్పై కిలోమీటర్ల ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నాడు జగన్ అని



9

పోలీస్ స్టేషన్ ఎదుట మాజీమంత్రి ఆలపాటి బైఠాయింపు

నేడు తెనాలి బంద్‌కు ఆర్యవైశ్య సంఘాల పిలుపు



జగన్‌వి అన్నీ ఉత్తర కుమార ప్రగల్భాలే - కన్నా

10

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' వేగవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకి చంద్రబాబు ఆదేశం



టిడిపి నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కార్యక్రమ నిర్వహణపై క్లస్టర్ ఇంచార్జ్ లు, నియోజకవర్గ ఇంచార్జ్ లతో చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ఇదేం ఖర్మ

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 56వ రోజు




## 31-03-2023

### పైదిండి, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీసత్యసాయి జిల్లా).

### కమీషన్ల కోసం జాకీ పరిశ్రమను తరిమేయడం తాలిబాన్ చేష్టలకు నిదర్శనం కాదా?

ఈరోజు కోన క్రాస్ వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. సికెపల్లి శివారు ఎస్ఎస్ గేట్ వద్ద జాకీ పరిశ్రమ భూనిర్వాసితులు నన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కమీషన్ల కోసం బెదిరించడంతో 6వేలమందికి ఉపాధి కల్పించే జాకీపరిశ్రమ పొరుగు రాష్ట్రానికి తరలిపోయిందని ఆవేదన చెందారు. నాగమణి అనే అక్క మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో జాకీ పరిశ్రమ మా ప్రాంతానికి వచ్చినప్పుడు చాలా సంతోషించాం. నిర్మాణ పనులు కొనసాగుతుంటే స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని అనుకున్నాం. కానీ, వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ పరిశ్రమను తరిమేశారు. పక్కరాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయడానికి మేమేం ఉన్నత చదువులు చదువుకోలేదు. అసలే కరువు ప్రాంతం...గతంలో వచ్చిన పరిశ్రమలను కూడా పంపిస్తే ఎలా అంటూ వాపోయింది. వైసిపి సైకోల వేధింపులు తాళలేక ఈ ప్రభుత్వం వచ్చాక జాకీతోపాటు అమర్ రాజా, ఫ్యాక్స్ కాన్ వంటి రూ.10లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తాలిబాన్ తరహా పరిపాలన కొనసాగుతుందనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి? రాష్ట్రానికి మళ్లీ పెద్దఎత్తున పరిశ్రమలు వచ్చి ఉద్యోగాల పంట పండాలంటే దార్శనికుడు చంద్రన్నను సిఎం చేయడమే ఏకైక పరిష్కార మార్గం. పాదయాత్ర దారిలో బసినేపల్లి వద్ద టిడిపి ప్రభుత్వ హయాంలో 90శాతం పూర్తయి ఎమ్మెల్యే కక్షసాధింపు చర్యల కారణంగా నిలచిపోయిన ఎన్టీఆర్ పక్కాగృహాలను చూసి బాధేసింది. ఈ గ్రామంలో పేదలకోసం గత ప్రభుత్వం 122 ఇళ్లు కేటాయించింది. ప్రభుత్వం మారేనాటికి మిగిలిపోయిన 10శాతం పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయకుండా స్థానిక ఎమ్మెల్యే ఇబ్బందిపెడుతున్నాడని లబ్ధిదారులు ఆవేదన చెందారు. గుడి, బడి కోసం కేటాయించిన 1.25 ఎకరాలను కూడా ఆక్రమించుకుని పెట్రోల్ బంక్ పెట్టుకునేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నాడని, అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. తరికి గురుప్రసాద్ అనే అన్న మాట్లాడుతూ... బసినేపల్లి కాలనీలో నేను కూడా లబ్ధిదారుడినే. కేవలం తలుపులు, ఫ్లోరింగ్ వర్కు తప్ప ఇల్లు మొత్తం పూర్తయింది. ప్రభుత్వం మారాక ఇళ్లలోకి చేరకుండా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అధికారులతో అడ్డుకుంటున్నారని చెప్పాడు. గత ప్రభుత్వం నిర్మించిందన్న అక్కసుతో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టేవారు శాడిస్టులు కాక మరేమనాలి?

చెన్నే కొత్తపల్లిలో కొందరు స్థానికులు నన్ను కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి అవినీతి లీలలను కళ్లకుకట్టారు. గత నాలుగేళ్లలో తోపుదుర్తి సోదరులు నియోజకవర్గాన్ని సొంత జాగీరుగా మార్చుకొని వెయ్యికోట్ల రూపాయలకు పైగా పాపపుసొమ్మును పోగేశారు. నియోజకవర్గానికి పేరుకే ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయినా ఆయన తండ్రి, ఇద్దరు బ్రదర్స్, ఇంకో లేడి షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తున్నారు. రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో ఎక్కడ ఏ లేఔట్ వేయాలన్నా ఈ దోపిడీదుర్తి కుటుంబానికి ఎకరాకు రూ.10లక్షల చొప్పున కప్పం కట్టాల్సిందే. విశాఖపట్నంలో కూడా ఈ కుటుంబం భూకబ్జాలకు పాల్పడింది. చెన్నేకొత్తపల్లి మండలంలో ఓ రైతు తన భూమి వీరికి భూమి అమ్మలేదని పొలంలో ఉన్న మామిడి చెట్లు మొత్తం రాత్రికి రాత్రి నరికేశారు. దోపిడీదుర్తి కుటుంబానికి చెందిన రాక్రీట్ నిర్మాణ సంస్థ ఉమ్మడి అనంతపురం, గుంటూరు, కృష్ణాజిల్లాల్లో ఇళ్లు నిర్మించే కాంట్రాక్ట్ తీసుకుని రూ. 280 కోట్ల అవినీతికి పాల్పడింది. తోపుదుర్తి .సహకార డైరీ పేరుతో డ్వాక్రా మహిళల వద్దనుంచి రూ. 10 కోట్లు కొట్టేశారు. అనంతపురం నగరాన్ని ఆనుకొని ఉన్న ఉప్పరపల్లి అనే గ్రామంలో రూ. 30కోట్ల విలువైన పదిఎకరాల వంక పోరంబోకు భూమిని ఎమ్మెల్యే అన్న తోపుదుర్తి చందు అనుచరులు కబ్జా చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి ఈ అరాచకపాలనను అంతమొందించడానికే నేను యువగళం ప్రారంభించాను...నాతో గొంతుకలపండి!

Yours
Nara Lokesh

## యువగళం
## పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం
719.1 కి.మీ.
57వరోజు (1-4-2023) వివరాలు:
ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం

ఉదయం
11.00: పైదిండి క్యాంప్ సైట్‌లో పట్టు కార్మికులు, వ్యాపారులతో ముఖాముఖి.
12.00: పైదిండి క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
12.30: పైదిండిలో స్థానికులతో మాటామంతీ.
1.20: నామాల క్రాస్ వద్ద ఆత్మకూరు డైలీ వేజ్ కార్మికులతో భేటీ.
1.45: పాదయాత్ర ధర్మవరం నియోజకవర్గంలోకి ప్రవేశం.
2.20: ధర్మవరం 28వవార్డులో టిడ్కో గృహాల బాధితులతో సమావేశం.

సాయంత్రం
3.00: ధర్మవరం ఇందిరమ్మ కాలనీలో చేనేత కార్మికులతో భేటీ.
3.40: ధర్మవరం యర్రగుంటలో పోతులనాగపల్లి స్థానికులతో మాటామంతీ.
4.35: ధర్మవరం పార్థసారథినగర్ లో భోజన విరామం.
5.30: ధర్మవరం పార్థసారథినగర్ నుంచి పాదయాత్ర కొనసాగింపు.
5.50: ధర్మవరం ఆర్టీసి బస్టాండు వద్ద బలిజ సామాజికవర్గీయులతో సమావేశం.
6.20: ధర్మవరం మదీనా మసీదులో ప్రార్థనలు, ముస్లిం పెద్దలతో భేటీ.
7.00: ధర్మవరం అంజుమన్ సర్కిల్లో స్వర్ణకారులతో సమావేశం.
7.40: ధర్మవరం కన్యాకాపరమేశ్వరి గుడి సమీపంలో ఆర్యవైశ్యులతో భేటీ.
8.30: ధర్మవరం సిఎస్ ఐ గ్రాండ్ వద్ద విడిది కేంద్రంలో బస.

1923 100 2023
పుట్టినరోజు
ఎన్ టి రామారావు



తరాలకు అతీతంగా
తనతో మనుమరాలు
పాత్ర చేసిన నటితో
కథానాయకుడిగా
నటించిన ఏకైక నటుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### ఎన్టీఆర్ విద్యోన్నతి
దిగువ, మధ్యతరగతి
విద్యార్థులు సివిల్ సర్వీసెస్
సాధించడానికి శిక్షణ కోసం
ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం
2015లో ప్రవేశపెట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## మీ త్యాగం వృధా పోదు



తరతరాలుగా బతుకు ఆధారమైన భూముల్ని ప్రజారాజధాని అమరావతి కోసం ఇచ్చిన మీ త్యాగం వృథా పోదు. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని నినాదంతో మీరు చేపట్టిన అలుపెరుగని ఉద్యమానిదే అంతిమ విజయం. మూడుముక్కలాట సర్కారు కుట్రలు, నిర్బంధాలు, దాడులకి ఎదురొడ్డి నిలిచి 1200 రోజులుగా పోరాడుతున్న మీ అందరికీ ఉద్యమాభివందనాలు. అమరావతి ప్రజారాజధానిగా గెలుస్తుంది. చరిత్రలో నిలుస్తుంది. జై ఆంధ్రప్రదేశ్-జయహో అమరావతి.



### ఇసుక బంగారమాయనే.. బెంగళూరు పోయేనే

ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఇసుక దందాకు ఇదే నిదర్శనం. ఒకేసారి తొమ్మిది ఇసుక టిప్పర్లు ఎలాంటి పర్మిట్ లేకుండా ఇసుకను బెంగళూరు తరలిస్తున్నారు. పేరుకే జేపీ కంపెనీకి కాంట్రాక్ట్..కానీ చిత్రావతిలో ఆధిపత్యం మొత్తం కేతిరెడ్డిదే. నలుగురు అనుచరులను బినామీలుగా పెట్టుకుని ఇసుకను దోచుకుంటున్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో ఉత్సాహంగా యువగళం పాదయాత్ర

## అడుగడుగునా నీరాజనాలు పలికిన మహిళలు, వృద్ధులు, అభిమానులు





అరాచకపాలనపై పోరు సాగించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 56వరోజు (శుక్రవారం) రాప్తాడు నియోజకవర్గం సికె పల్లి పంచాయితీ కోన క్రాస్ వద్ద నుండి ప్రారంభమైంది. అడుగడుగునా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు యువనేతను ఆప్యాయంగా పలకరిస్తూ నీరాజనాలు పలికారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు సెల్ఫీ విత్ నారా లోకేష్ లో తనను కలిసేందుకు వచ్చిన అభిమానులను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫోటోలు దిగారు. ప్రతిరోజు సుమారు వెయ్యిమంది



అభిమానులతో యువనేత ఫోటోలు దిగుతున్నారు. సికె పల్లి చేరుకున్న నారా లోకేష్ కు టిడిపి కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు భారీగా మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గించి, ధరలను అదుపుచేస్తామని యువనేత చెప్పారు. కరెంట్ బిల్లు ఎక్కువొచ్చిందని పెన్షన్లు కట్ చేశారని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తంచేశారు. మీ పెన్షన్లే కాదు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది పెన్షన్లు కట్ చేశారు. మరో ఆరు లక్షల పెన్షన్లు లేపేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధం అవుతుంది. అర్హులైన వారందరికీ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు అందజేస్తామని భరోసా ఇచ్చారు. చిరు వ్యాపారులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. బసినేపల్లి వద్ద గత ప్రభుత్వ హయాంలో 90శాతం నిర్మాణం పూర్తయి, ఎమ్మెల్యే కక్షపూరిత ధోరణికి నిరసనగా ప్రారంభానికి నోచుకోని ఎన్టీఆర్ గృహాలను యువనేత సందర్శించారు. సికె పల్లిలో బిసి సామాజికవర్గీయులు యువనేతను కలిసి





సమస్యలు విన్నవించారు. ఎస్ఎస్ గేటు వద్ద జాకీ పరిశ్రమ భూనిర్వాసితులు, ఆటోకార్మికులు యువనేతను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. పైదిండి వద్ద నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు.

**జాకీ పరిశ్రమ పోవడంతో ఉద్యోగాలు పోయాయి**
**-నాగమణి, బండమీదపల్లి**

జాకీ పరిశ్రమ మా ప్రాంతానికి వచ్చినప్పుడు చాలా సంతోషించాం. నిర్మాణ పనులు చేస్తుంటే ఉద్యోగాలు వస్తాయని అనుకున్నాం. కానీ ప్రభుత్వ మారాక జాకీ పరిశ్రమ వెళ్లిపోయింది. అసలే కరువు జిల్లా, వచ్చిన పరిశ్రమలు కూడా పంపిస్తే ఎలా.? పెద్దపరిశ్రమల్లో,



పక్కరాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయడానికి మేమేం ఉన్నత చదువులు చదువుకోలేదు. కనీసం టీడీపీ ప్రభుత్వ వచ్చాకైనా మళ్లీ జాకీ పరిశ్రమను తెప్పించాలి.

**ఎమ్మెల్యే తోపుదుర్తి మా గృహ ప్రవేశాలను అడ్డుకుంటున్నాడు!**
**-తరికె గురుప్రసాద్, బసినేపల్లి, ఎన్టీఆర్ గృహ లబ్ధిదారుడు**

మా గ్రామంలో ఇళ్లులేని 122 కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం ఇళ్లు కేటాయించింది. అందులో నేను కూడా లబ్ధిదారుడినే. మా ఇళ్లు మొత్తం పూర్తైంది. కేవలం తలుపులు, ఫ్లోరింగ్ వర్క్ మాత్రమే మిగిలింది. కానీ ఆలోపు ప్రభుత్వం మారింది. మేము ఇళ్లలోకి చేరకుండా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అధికారులతో అడ్డుకుంటున్నారు. మౌలిక వసతులన్నీ టీడీపీ ప్రభుత్వం కల్పించింది. ఇళ్ల నిర్మాణం జరగ్గా మిగిలిన 1.25 ఎకరాల భూమిని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కబ్జా చేసి, పెట్రోల్ బంక్ పెట్టుకోవాలని చూస్తున్నాడు.















# హామీలు గుర్తు చేస్తా .. రోడ్డుమీద నిలబెడతా





(మొదటిపేజి తరువాయి)

విమర్శించారు. యువగళం దెబ్బకి జగన్ వారానికో సారి ఢిల్లీ పరిగెడుతున్నాడు. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నాడు. సింహం సింగిల్ గా వస్తుంది అన్నాడు. ఇప్పుడు అయ్యా అందరూ విడివిడి గా పోటీచేయ్యండి అని అడ్డుక్కునే పరిస్థితికి వచ్చాడు. అది యూత్ పవర్ అన్నారు. అధికారమదంతో మాట్లాడిన జగన్ కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుండు కొట్టారు ప్రజలు. పాదయాత్ర అడ్డుకోవడానికి జగన్ పోలీసుల్ని పంపిన రోజే చెప్పా సాగనిస్తే పాదయాత్ర లేకపోతే దండయాత్ర అని. నేను లక్ష కోట్లు ప్రజాధనం దొబ్బి జైలుకి వెళ్ళలేదు. బాబాయ్ ని చంపిన చరిత్ర నాకు లేదు. ఎం పీక్కుంటారో పీక్కోండి అని సవాల్ చేసా. పాదయాత్ర లో ఊరికో కేసు పెట్టుకున్నారు అంతకు మించి పీకింది ఏమి లేదు అని వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ గళం ఆగదు ప్రశ్నిస్తూనే ఉంటానని తెలిపారు.

సింగడు అద్దంకి వెళ్ళాడు...వచ్చాడు అన్నట్టు ఉంది జగ్గడి ఢిల్లీ యాత్ర. ఒక్క సారి కూడా ప్రత్యేక హెూదా గురించి కేంద్రాన్ని నిలదీయలేదు. రాజ్యసభ, లోక్ సభ లో కలిపి 31 మంది ఎంపిలు ఉన్నారు. కేసుల కోసం తప్ప ప్రత్యేక హెూదా గురించి జగన్, ఆయన ఎంపిలు ఏ రోజూ పోరాడలేదు. రాష్ట్ర ప్రయోజనాలు నిల్లు. సొంత ప్రయోజనాలు మాత్రం ఫుల్లు అని లోకేష్ విమర్శించారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన అందరినీ ముంచేసాడు జగన్. ఈయన అబద్దాలు చాలా స్వీట్ గా చెప్పేస్తాడు. అందుకే ఈయన్ని ముద్దుగా అబద్దాల మోహన్ అని పిలుస్తా. అబద్ధాల మోహన్ అని ఎందుకు అంటున్నానో ఉదాహరణలు కూడా చెబుతానన్నారు. జాబ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఉన్న రాష్ట్రాన్ని అబద్దాల మోహన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చేశాడు. ఆఖరికి తిరుమల వెంకన్న సన్నిధిలో గంజాయి అమ్ముతున్నారు. వైసిపి నాయకులు వ్యవసాయం మానేసి గంజాయి పొలాల్లో పండిస్తున్నారు. నిన్నే గురజాలలో వైసిపి నాయకుడి పొలంలో గంజాయి పండిస్తుంటే పోలీసులు పట్టుకున్నారు అని చెప్పారు. అబద్దాల మోహన్ ఆంధ్రప్రదేశ్ ని అప్పులప్రదేశ్‌గా మార్చేసాడు. అభివృద్ధి నిల్లు...అప్పులు ఫుల్లు. చంద్రబాబు గారి హయాంలో రాష్ట్రానికి కియా, టీసీఎల్, హెచ్సీఎల్ లాంటి పెద్ద సంస్థలు వచ్చాయి. అబద్దాల మోహన్ హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ వచ్చాయిఅని వివరించారు.కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి, ఎడమ చేత్తో 100 రూపాయిలు కొట్టేస్తున్నాడు అబద్దాల రెడ్డి. ఆయన దగ్గర రెండు బటన్స్ ఉంటాయి. ఒక బటన్ నొక్కగానే సంక్షేమ కార్యక్రమాల పేరుతో మీ అకౌంట్ లో 10 రూపాయిలు పడతాయి. అదే బల్ల కింద ఇంకో బటన్ ఉంటుంది అది నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయిలు జగన్ ఖాతాలోకి వెళ్లిపోతాయి. కరెంట్ ఛార్జీలు 8 సార్లు పెంచాడు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపీ నంబర్1. ఇంటి పన్ను రెట్టింపు చేసాడు, చెత్త పన్ను వేసాడు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నిఅంటాయి. అబద్ధాల మోహన్ ఎవరినీ వదిలి పెట్టలేదు యువత, మహిళలు, రైతులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు అందరినీ మోసం చేసాడు అని విమర్శించారు. యువత భవిష్యత్తును నాశనం చేసాడు అబద్దాల మోహన్.

జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి, ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు.

మహిళల్ని మోసం చేసాడు అబద్దాల మోహన్. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని ధ్వజమెత్తారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. రైతు రాజ్యం తెస్తానన్న అబద్దాల మోహన్ రైతులు లేని రాజ్యం తెచ్చాడు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3. జగన్ పరిపాలన లో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు, మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని హెచ్చరించారు. డ్రిప్ ఇరిగేషన్ ని నిర్వీర్యం చేసింది వైసిపి ప్రభుత్వం. టిడిపి హయాంలో ఎస్సీ,ఎస్టీ లకు ఉచితంగా, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ అందించాం. కానీ ఇప్పుడు జగన్ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని నిర్వీర్యం చేసి రాయలసీమ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీశారు అని పేర్కొన్నారు.

ఉద్యోగస్తులను వదిలిపెట్టలేదు అబద్దాల రెడ్డి. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. బిసీలకు బ్యాక్ బోన్ విరిచాడు అబద్దాల రెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా?అని ప్రశ్నించారు.

సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి స్పెషల్ లైసెన్స్ ఇచ్చారన్నారు. అబద్ధాల మోహన్ రాయలసీమ బిడ్డ అని ప్రచారం చేసుకున్నాడు. ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. అన్నమయ్యా గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. హంద్రీనీవా, గాలేరు నగరి ఇలా టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని విమర్శించారు.

కియా కారు చూస్తే చంద్రబాబు గుర్తొస్తారు. వేసుకునే డ్రాయర్ చూస్తే జగన్ తన్ని తరిమేసిన జాకీ కంపెనీ గుర్తొస్తుంది అని లోకేష్ చెప్పారు. రాప్తాడు ఎమ్మెల్యే పేరు తోపుదుర్తి. ప్రకాష్ రెడ్డి. ఆయన అభివృద్ధి లో వీకు..అవినీతి లో తోపు. అందుకే ఆయనకు నేను ముద్దుగా దోపిడీదుర్తి. ప్రకాష్ అని పేరు పెట్టా అని వ్యాఖ్యానించారు. ఏ నియోజకవర్గానికైనా ఒక్క ఎమ్మెల్యే నే ఉంటారు. కానీ రాప్తాడు కి మాత్రం 5గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. దోపిడీదుర్తి. ప్రకాష్ అయన తండ్రి గారు, ఇద్దరు బ్రదర్స్, ఇంకో లేడి ఎమ్మెల్యే కూడా ఉన్నారని చెప్పారు. రాప్తాడు వీళ్లకి మంచి పేస్ట్రీ కేకులా దొరికింది. 5 ముక్కలుగా కోసుకొని తినేస్తున్నారు. ఎన్నికల ముందు ఇళ్లు అమ్ముకొని రాజకీయం చేస్తున్నాం అన్నారు. ఈ నాలుగేళ్లలో వీళ్ల అవినీతి సంపాదన ఎంతో తెలుసా? వెయ్యి కోట్లు అని ఆరోపించారు. దోపిడీదుర్తి కుటుంబం అధికారంలోకి రాగానే కొంత మంది పోలీసుల్ని పార్ట్నర్స్ గా చేర్చుకొని రైతులను, రియల్ ఎస్టేట్ వారిని బెదిరించి వందల ఎకరాలు దోచేసారన్నారు. రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో ఎక్కడ ఏ లేఔట్ వేయాలన్నా ఈ దోపిడీదుర్తి కుటుంబానికి కప్పం కట్టాల్సిందే. ఎకరానికి 10 లక్షలు వసూలుచేస్తున్నారు. విశాఖపట్నంలో కూడా ఈ కుటంబం భూకబ్జాలు చేసిందని చెప్పారు. చెన్నేకొత్తపల్లి మండలంలో ఓ రైతు తన భూమి వీరికి భూమి అమ్మలేదని పొలంలో ఉన్న మామిడి చెట్లు మొత్తం రాత్రికి రాత్రి నరికేశారు. అంటే ఇది ఎంత దారుణమైన కుటుంబమో అర్థం చేసుకోండి. ఎమ్మెల్యే అన్న రాజారెడ్డి అనంతపురం టౌన్ లో కోటి రూపాయలు విలువైన మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించి పెద్ద నిర్మించాడు. అనంతపురం సిటీకి ఆనుకొని ఉన్న ఉప్పరపల్లి అనే గ్రామంలో పది ఎకరాల వంక పోరంబోకు భూమిని ఎమ్మెల్యే అన్న తోపుదుర్తి చందు అనుచరులు కబ్జా చేశారు. ఈ భూమి విలువ 30 కోట్లు. రాప్తాడు నియోజకవర్గంలో ఇసుక, మట్టి, కంకర దందా మొత్తం దోపిడీదుర్తి కుటుంబానిదే. ఆఖరికి ట్రాన్స్ పోర్ట్ కి కూడా వాళ్ళ టిప్పర్లే వాడాలని బెదిరిస్తారు. దోపిడీదుర్తి కుటుంబానికి ఒక దోపిడీ కంపెనీ ఉంది దాని పేరు రాక్రిట్. అనంతపురంలో 9 వేలు, గుంటూరు, కృష్ణా లో వేల ఇళ్లు నిర్మించే కాంట్రాక్ట్ తీసుకున్నారు అని ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల్లో సొంత ఇళ్లు లేదు అని ఏడ్చిన వాళ్లకి ఇంత పెద్ద కాంట్రాక్ట్ ఎలా ఇచ్చారు అని లోకేష్ ప్రశ్నించారు. ఇళ్ళ నిర్మాణానికి పునాది వేస్తే 70 వేల రూపాయలు బిల్లు చెల్లిస్తారు. అయితే రాక్రిట్ సంస్థ 10 వేల రూపాయల్లో అత్యంత నాసిరకంగా పునాది నిర్మించి 70 వేల రూపాయలు బిల్లు తీసుకున్నారు. రాక్రీట్ సంస్థ నిర్మిస్తున్న ఇళ్లు చిన్నపిల్లాడు బలంగా తంతే పడిపోయేంత నాసిరకంగా ఉన్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. కృష్ణ, గుంటూరు జిల్లాలో రాక్రీట్ సంస్థకు అప్పగించ పనులను రద్దు చేశారు. ఇళ్ల నిర్మాణం లో దోపిడీదుర్తి కుటుంబం కొట్టేసిన సొమ్ము ఎంతో తెలుసా 280 కోట్లుఅని ఆరోపించారు.

చైతన్యరథం

# ప్ర 'క్యాష్' రెడ్డి వేధింపులతో జాకీ పరిశ్రమ జంప్

- లోకేష్ ఎదుట మొరపెట్టుకున్న మహిళలు




రాప్తాడు వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ధనాశతో క్యాష్ రెడ్డిగా పేరుగాంచారని. రూ.15 కోట్లు కప్పం కట్టకపోతే జాకీ పరిశ్రమని ఏర్పాటు చేయనివ్వనని బెదిరించడంతో ఆ కంపెనీ తరలిపోయిందని భూ నిర్వాసితులు, స్థానికులు లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ప్ర'క్యాష్' రెడ్డి డబ్బు పిచ్చి మా ప్రాంతీయులు ఆరువేలమందికి ఉపాధి దూరం చేసిందని వాపోయారు. యువగళం పాదయాత్రలో శుక్రవారం రాప్తాడు నియోజకవర్గంలోని ఎన్ఎస్ గేటు వద్ద నారా లోకేష్ ని జాకీ పరిశ్రమ భూ నిర్వాసితులు, మహిళలు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 2017 లో జాకీ కంపెనీని రాప్తాడు కు తీసుకొచ్చామని చెప్పారు. కంపెనీ కోసం 27 ఎకరాల భూమిని కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జాకీ సంస్థ పనులు సైతం ప్రారంభించినట్టు తెలిపారు. 2019 లో రాష్ట్రంలోనూ, రాప్తాడులోనూ వైసీపీ రాబందులు అధికారంలోకి వచ్చి, కమీషన్ ల కోసం జాకీ యాజమాన్యాన్ని వేధించటంతో రాష్ట్రాన్ని వదలి వెళ్లిపోయిందని ఆరోపించారు. డబ్బు పిచ్చితో జాకీని బెదిరించి తరిమేసి రాప్తదుకు తోపుదుర్తి ప్రక్యాష్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు తీసుకువచ్చి, అందరికీ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# టిడిపి విజయ యాత్రలో తొలి అడుగు







(మొదటిపేజి తరువాయి)

సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. కార్యాలయంలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ముందుగా నలుగురు సభ్యులు నివాళి అర్పించారు. అనంతరం వారంతా ప్రదర్శనగా శాసనమండలికి తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం నలుగురు సభ్యులు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని నివాసంలో కలుసుకున్నారు. వారిని చంద్రబాబు అభినందించారు. పార్టీ శ్రేణుల్లో ఎన్నికల కదనోత్సాహం ఉరకలెత్తుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల వరకు పార్టీలో ఇదే ఉత్సాహం కొనసాగేలా చంద్రబాబు వ్యూహ రచన చేస్తున్నారు.

ఏప్రిల్ మొదటి వారంలో మిగిలిన మూడు జోనల్ సమావేశాలు ముగించాలని నిర్ణయించారు. అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు సమాయత్తం అవుతున్నారు. ముందస్తు ఎన్నికల ఊహాగానాల నేపథ్యంలో పార్టీ శ్రేణులను సైతం చంద్రబాబు ఆ దిశగా సన్నద్ధం చేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రోజు రోజుకూ ప్రభంజనం లా ఉధృతం అవుతున్నది. అదేసమయంలో చంద్రబాబు సైతం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా మళ్లీ రాష్ట్ర పర్యటనకు సిద్ధమవుతున్నారు. దీంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. టిడిపి శ్రేణుల్లో నూ సమరోత్సాహం వెల్లువెత్తుతోంది.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' వేగవంతం చేయాలి

(మొదటిపేజి తరువాయి)

కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి చేయాల్సి ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని చంద్రబాబు అన్నారు. ప్రజలను చైతన్య వంతులను చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎంత తీవ్రంగా ఉందో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టం అయ్యిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 108 నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పనిచేశారంటూ కార్యకర్తలు, నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలను ఎదిరించడంలో టీడీపీ కార్యకర్తలు రోడ్డెక్కి పోరాటాలు చేశారని ప్రశంసించారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాం నిర్వహణలో ముందున్న ఆయా నియోజవకర్గాల నేతలను చంద్రబాబు అభినందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి కొంత విరామం వచ్చిందని, తిరిగి వెంటనే అన్ని చోట్లా ప్రారంభించాలని చంద్రబాబు నేతలను కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో మూడు జోనల్ సమావేశాలు పూర్తి చేసుకుని, తాను కూడా ఇదేం ఖర్మ కార్యక్రమంలో పలు జిల్లాల్లో పాల్గొంటానని చంద్రబాబు నేతలకు తెలిపారు.

# హామీలు గుర్తు చేస్తా .. రోడ్డుమీద నిలబెడతా

(II తరువాయి)

టిడిపి హయాంలో జాకీ పరిశ్రమ రాప్తాడుకి తీసుకొచ్చాం. దోపిడీదుర్తి కుటుంబంజాకీ కంపెనీని 15 కోట్లు కప్పం కట్టాలని బెదిరించింది. ఆ దెబ్బకి జాకీ వేరే రాష్ట్రానికి పారిపోయింది అని లోకేష్ ఆరోపించారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని కూడా వదలలేదు. రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలించి దోచుకుంటున్నారు. ఇక్కడ ఉన్న మహిళా ఎమ్మెల్యే గారి దోపిడి మరో రకం. తోపుదుర్తి సహకార డైరీ పేరుతో మహిళల నుండి డ్వాక్రా సొమ్ము 10 కోట్లు వసూలు చేశారు. ఆ డబ్బుతో డైరీ ఏర్పాటు చేస్తూ సొంత సొమ్ము తో ప్రజల్ని ఉద్ధరిస్తున్నట్లు చూపిస్తున్నారు అని విమర్శించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అమ్మను వద్దనుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. అభివృద్ధి లో సునీతమ్మ స్పీడ్ అందుకోవడం ఎవరి వల్లా కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా సునీతమ్మ ప్రజలు, రైతులకు అండగా పోరాటం చేసారని ప్రశంసించారు. టిడిపి హయాంలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం 5 వేల కోట్లు ఖర్చు చేసాం. 804 కోట్లతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టు వరకు కాలువ త్రవడంతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసాం. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి, నియోజకవర్గంలోని 45 చెరువులకు, 120 చెక్ డ్యామ్ లకు సాగునీరు ఇవ్వడం జరిగింది. అనివివరించారు. రోడ్లు, ప్రభుత్వ భవనాలు, కాలేజీలు అన్నీ టిడిపి హయాంలో కట్టినవే. టిడిపి హయాంలో నియోజకవర్గంలో రోడ్లు వెయ్యడానికి కేటాయించిన 46 కోట్ల విలువైన పనులను కూడా కమిషన్ కక్కుర్తితో ఆపేసింది దోపిడీదుర్తి కుటుంబం అని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తాం. పాదయాత్రలో భాగంగా రాప్తాడు నియోజకవర్గానికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే జీడిపల్లి పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేస్తాం అన్నారు. పుట్టకనుమ రిజర్వాయర్ ను క్యాన్సిల్ చేసి దానికి స్థానంలో తోపుదుర్తి, ముట్టాల, దేవరకొండ జలాశయాలకు శంకుస్థాపనకు చేశారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని.. రాప్తాడును కోనసీమలా మారుస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికాడు. శంకుస్థాపన చేసి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఒక్క ఎకరా భూ సేకరణ కూడా పూర్తి చేయలేదు అని విమర్శించారు.

పేరూరు ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు సోమరవాండ్లపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందిస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలో రైతులను గాలికొదిలేసింది దోపిడీదుర్తి కుటుంబం. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోలేదు. టమాటో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మార్కెటింగ్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయమని అడిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. చీనీ, టమోటా, వేరుశనగ రైతులను టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి, ఉద్యోగాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధించిన వారిని వదిలిపెట్టను. వచ్చే ఎన్నికల్లో టిడిపిని భారీ మెజారిటీ తో గెలిపించండి. నియోజకవర్గం సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను స్వయంగా తీసుకుంటాను అని లోకేష్ హామీ ఇచ్చారు.

సీనియర్ జర్నలిస్టు టీవీ5 మూర్తి తండ్రి వీరభద్రరావు గారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. వీరభద్రరావుగారి ఆత్మకి శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, నివాళులు అర్పిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

నారా లోకేష్
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## పోలీసులకూ తప్పని ప్రభుత్వ వేధింపులు

**- నారా లోకేష్**



దోచుకోవటంలో వైసీపీ ప్రభుత్వం ఎవరికి మినహాయింపులు ఇవ్వటంలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. పోలీసులకు టార్గెట్ లు ఇచ్చి చలానాలు వసూలు చేయాలని వేధిస్తున్నాడని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం ఎస్ ఎస్ గేటు వద్ద ఆటోకార్మికులు లోకేషను కలిసి తమ సమస్యలను వినంవించుకున్నారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ చంద్రబాబు హయాంలో ఆటో కార్మికుల సంక్షేమం కోసం లైఫ్ టాక్సను రద్దుచేసినట్టు చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రీన్ టాక్సను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అడ్డగోలు చలానా విధానానికి స్వస్తి పలుకుతామన్నారు. ఆటో యూనియన్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమాన్ని అందిస్తామని తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన వారికి చంద్రన్న బీమా ద్వారా రూ. 10 లక్షలు ఇచ్చి ఆదుకుంటామన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో తిరిగే ఆటోలకు సింగిల్ పర్మిట్లు ఇస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోలు, డీజిలు ధరలు తగ్గింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తగిన మూల్యం చెల్లించక తప్పదు

**- నారా లోకేష్ హెచ్చరిక**



ఉన్నత విద్యావంతుడు అంజన్ విషయంలో మీరు వ్యవహరించిన తీరు పోలీసు వ్యవస్థకే కళంకం. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. అందరికీ విప్పి చూపించిన గోరంట్ల, గంట కావాలన్న అంబటి, అరగంట చాలంటూ చెలరేగిన అవంతి ఫోన్లలో ఏ సీన్లూ దొరకలేదా పోలీసులూ? సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే పోస్టులు పెడుతున్నాడని ఎన్ఆర్ఐ అంజన్ పై గే అనే ముద్ర వేయడం తీవ్ర నేరం. వైసీపీ కోసం పనిచేసే కట్టప్పల్లా మారిపోవడం వల్ల, హక్కులు-చట్టాలున్నాయని మరిచిపోతున్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వాళ్ల దగ్గరే గంజాయి దొరుకుతుంది. ప్రతిపక్షానికి మద్దతుగా ఉంటే వాళ్ల మొబైళ్ల మీరు కోరుకున్న వీడియోలు దొరుకుతాయి. శాంతిభద్రతల పరిరక్షణ మానేసిన కొంతమంది పోలీసులు, జగన్ రెడ్డి కోసం కిరాయికి పనిచేసే ఐప్యాక్ సిబ్బందిలా మారిపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ పునరుద్ధరిస్తాం

**- నారా లోకేష్ హామీ**




టిడిపి అధికారంలోకి రాగానే ఉన్నత విద్యకు ఫీజు రీ యింబర్స్మెంట్, విదేశీ విద్య పథకాలను పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో శుక్రవారం బీసీ సామాజికవర్గ ప్రతినిధులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర జనాభాలో సగానికిపైగా వున్న బీసీల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పథకాల పేరుతో బీసీలకు దెందాల్సిన వేలకోట్ల నిధులను దారిమళ్లించి జగన్ బీసీలకు ద్రోహం చేశారని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 26 వేలమందికి పైగా బీసీలపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీ కార్పొరేషన్ లను బలోపేతం చేసి విరివిగా సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు ను సిఎంను చేసేందుకు బీసీలందరూ సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ గృహాలను పరిశీలించిన లోకేష్

**- ఎంఎల్ఏ వేధిస్తున్నదంటూ బాధితుల ఆరోపణ**





తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం బసినేపల్లిలో ఎన్టీఆర్ గృహాలను పరిశీలించారు. బసినేపల్లిలో టిడిపి ప్రభుత్వ హయాంలో పేదలకు 120 ఇళ్లు కేటాయించిందన్నారు. ఇంటి స్థలం, ఇళ్ళ నిర్మాణం, రోడ్లు, త్రాగునీరు సదుపాయం, మౌలిక వసతుల కల్పన 90 శాతం టిడిపి హయంలోనే పూర్తయినా మిగిలిన పనులు పూర్తి చేసి ఇళ్ళు కేటాయించకుండా స్థానిక ఎమ్మెల్యే పేదలను వేధిస్తున్నాడని ఆరోపించారు. టిడిపి హయాంలో పూర్తయిన ఇళ్లు కేటాయించకుండా ఎమ్మెల్యే వేధిస్తున్నారు అంటూ ఎన్టీఆర్ గృహాల లబ్దిదారులు లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గుడి, బడి కోసం కేటాయించిన 1.25 ఎకరాలను తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఆక్రమించుకుని పెట్రోల్ బంక్ పెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితులు తెలిపారు. అడ్డుకున్న వారి పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. లబ్ధిదారులంతా బీసీలు కావడంతో గృహప్రవేశాలను సైతం ఎమ్మెల్యే అడ్డుకున్నాడని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే దగ్గరుండి గృహ ప్రవేశాలు చేయిస్తానని లోకేష్ హామీఇచ్చారు.







## మీకు బుద్ధి చెప్పే రోజు దగ్గరపడింది

**తెనాలి ఘటనపై లోకేష్ హెచ్చరిక**

సీఎం జగన్ రెడ్డి మాదిరిగానే వైసిపి కౌన్సిలర్లు కూడా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. దీనికి నిదర్శనమే గుంటూరు జిల్లా తెనాలి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో వైశ్యుడైన టీడీపీ కౌన్సిలర్ యుగంధర్ పై దాడి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడని వైశ్యుడైన సుబ్బారావు గుప్తా బండిలో గంజాయి పెట్టి అరెస్ట్ చేయించిన జగన్ రెడ్డి సర్కారు, ఇప్పుడు మరో వైశ్యుడు యుగంధర్ పై తన రౌడీమూకలతో దాడి చేయించింది. మీ ఫ్యాక్షన్ మెంటాలిటీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరపడింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే టీడీపీ రుజువు చేసింది. జగన్, సజ్జల, వైసీపీనేతలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిది. లేదా త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారు.
- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే



## ఎమ్మెల్సీ వేపాడ ఉత్తరాంధ్ర హక్కుల సాధన కోసం కృషి చేయాలి : కోండ్రు మురళి



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ శుక్రవారం నాడు నూతనంగా విజయం సాధించిన ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి రావు ప్రమాణ స్వీకారం లో పాల్గొని చిరంజీవి రావును కోండ్రు అభినందించారు. ఎమ్మెల్యే కోటాలో గెలిచిన పంచుమర్తి అనురాధ.పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించిన ముగ్గురు ఎమ్మెల్సీలు డాక్టర్ వేపాడ చిరంజీవి రావు.కంచర్ల శ్రీకాంత్.భూమి రెడ్డి రాంగోపాల్ నలుగురు ను అమరావతి శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేయించిన శాసన మండలి చైర్మన్ మోషేను రాజు ఎమ్మెల్సీల పదవీ కాలం ఆరు సంవత్సరాలు ఉండనుంది. ఆనంతరం కోండ్రు మాట్లాడుతూ ఉత్తరాంధ్రా పట్టభద్ర ఎమ్మెలీ డాక్టర్ వేపాడ చిరంజీవి రావు ను ఉత్తరాంధ్రా సమస్యలు నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో తమ గొంతును వినిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఉత్తరాంధ్రా 30 ఏళ్లు వెంకబాటు ధనానికి గురై వలసలు పెరిగాయన్నారు. ఎమ్మెల్సీ చిరంజీవి రావు మరింత రెట్టింపు ఉత్సాంహం పట్టుదలతో ముందుకు అడుగువేసి ఉత్తరాంధ్రా హక్కుల సాధనకోసం చిరంజీవిరావు కృషిచేయాలని కోండ్రు సూచించారు.

## ప్రణాళిక, పద్ధతి ప్రకారమే సత్యకుమార్‌పై దాడి జరిగింది : పరుచూరి అశోక్‌బాబు



బీజేపీనేత సత్యకుమార్ పై రాజధానిలో జరిగినదాడి ప్రణాళిక, పద్ధతిప్రకారమే జరిగిందని, జగన్, అతనిప్రభుత్వం అమరావతి నిర్మాణానికి నాలుగేళ్లలో చేసింది శూన్యమని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ ఢిల్లీపర్యటనలు జనంకోసమే అయితే, ఉభయసభల్లో సమాధానంచెప్పకుండా, ప్రశ్నించిన టీడీపీసభ్యుల్ని ఎందుకు బయటకు నెట్టేశారని ఆయన ప్రశ్నించారు. "ఈనాడుమీడియాను, రామోజీరావు గురించి సజ్జల మాట్లాడేముందు, సాక్షి మీడియా, దాని యాజమాన్యం చేస్తున్న దోపిడీపై సమాధానంచెప్పాలి. ముఖ్యమంత్రి పదేపదే ఢిల్లీ ఎందుకు వెళ్తున్నాడో, ఎవరిని కాపాడటానికి, ఏం లబ్ధి పొందడానికి వెళు తున్నాడో సజ్జల ప్రజలకు సమాదానం చెప్పాల న్నారు. ఉభయసభల్లో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలపై తాము సమాధానం చెప్ప మంటే టీడీపీసభ్యుల్ని సభనుంచి సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. సభలకు కూడా సమాధానం చెప్పుకోలేనంతగా ముఖ్యమంత్రి ఢిల్లీలో ఏం కార్యక్రమాలు వెలగబెడుతున్నాడో సజ్జలకు మాత్రమే తెలుసని ఆయన విమర్శించారు. వివేకా హత్యకేసులో ఎక్కడ తనతమ్ముడు అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తారోనన్న భయం తోనే జగన్ అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా ఢిల్లీ వెళ్తున్నాడు. బీజేపీ నేతపై వైసీపీవాళ్లు ఎందుకు దాడిచేశారన్న ప్రశ్నకు సమాధానం చెప్ప కుండా సజ్జల, చంద్ర బాబు ఏంచేయలేదు అని సంబంధం లేకుండా మాట్లాడుతున్నాడు. చంద్రబాబు అమరావతిలో ఏంచేశాడో ప్రజలకు తెలుసు. సజ్జల కుటుంబసభ్యులకు కూడా తెలుసు. మేం ఛాలెంజ్ చేసి చెబుతున్నాం. అతని కుటుంబసభ్యులే అతనికి స్పష్టంగా చెబుతారు. హైదరాబాద్ తర్వాత అమరావతే పెద్ద మహానగరం అవుతుందని స్వయంగా పొరుగురాష్ట్ర మంత్రి కేటీఆరే అన్నారని ఆయన గుర్తు చేశారు.

## ఇంటి బిల్లులపై టిడిపి, వైసిపి శ్రేణుల గొడవ



బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీ జన చైతన్య నగర్ కాలనీ యందు సింగనమల ఎమ్మెల్యే పద్మావతి గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి, ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతికి ఇంటి బిల్లు కొరకు వినతిపత్రం అందజేయుటకు వెళ్ళితే వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే వినతిపత్రం తీసుకోకుండా వెళ్లారు. టీడీపీ శ్రేణులు విస్తుపోయారు. ఆ తర్వాత పోలీసులు, వైసీపీ శ్రేణులు వచ్చి తిరిగి ఎమ్మెల్యే వద్దకు బాబా ఫక్రుద్దీన్ వలిని, టీడీపీ శ్రేణులు ను పిలుచుకొని, ఎమ్మెల్యే పద్మావతి కి అర్జీ ఇప్పించారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు టీడీపీ కార్యకర్తలు, సానుభూతి పరులని ఇంటి బిల్లులు ఇవ్వలేదని తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు బాబా ఫక్రుద్దీన్ వలిని అడ్డుకున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## వైసీపీ పాలనలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి



నిరంకుశ నిర్ణయాలతో జగన్ రెడ్డి రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగిస్తుడని కాకినాడ సీటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి మన కాకినాడకి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 34 వ డివిజన్ నందు పర్యటించి వైసీపీ ప్రభుత్వ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, అందుచేతనే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో విద్యావంతులు, మేధావులు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని అన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : టిడి జనార్ధన్



బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై వైసీపీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ పార్టీ నేతలకు కూడా రక్షణ కరువైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ నాయకుల కే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి? ఇది ఆంధ్రప్రదేశ్‌లో దిగజారిని శాంతిభద్రతల పరిస్థితిని సూచిస్తోంది. సత్యకుమార్‌పై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.

## సత్యకుమార్‌పై దాడి దుర్మార్గం : అచ్చెన్న



బీజేపీ నేత సత్య కుమార్ పై వైసీపీ పెయిడ్ ఉద్యమ కారుల దాడి దుర్మార్గమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలకు జగన్ 3 పూటలా భోజనం పెట్టించి 3 రాజధానులంటూ పెయిడ్ ఉద్యమం నడుపుతున్నారన్నారు. జై అమరావతి అన్న వారిపై జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారు. మూడు రాజధానులు అన్న ముఖ్యమంత్రి జగన్ కి యువత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో చెంప పగులగొట్టారు. అయినా ముఖ్యమంత్రి తీరు మారలేదు. అందుకే వచ్చే ఎన్నికల్లో జగన్ రెండు చెంపలు వాయించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు.సత్య కుమార్ పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

## పూసపాటి రేగ మండలంలో టిడిపి కార్యాలయం శంకుస్థాపన



మాజీ పీఏసీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, మాజీ జిల్లా బార్ కౌన్సిల్ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు ఆదేశాల మేరకు పూసపాటి రేగ మండలంలో తెలుగదేశం పార్టీ కార్యాలయం పునర్ నిర్మాణం కొరకు శంకుస్థాపన మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, నెలిమర్ల నియోజక వర్గ ఇంచార్జీ కర్రోతు బంగార్రాజు, టిడిపి నాయకులు పిన్నింటి సన్యాసి నాయుడు,ఇజ్జారోతు ఈశ్వరరావు, ఇనుగంటి రాకేష్ శర్మ అప్పలస్వామి, పిన్నింటి శ్రీనివాసరావు,కంది అప్పల నాయుడు, హక్కు నాయుడు, శ్రీనివాసరావు,రమేష్, శ్రీనివాస,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రాలకు పాల్పడిన టిడిపి ప్రజలకు అండగా ప్రజల పక్షాన ఉంటుంది. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అధికారులు గుర్తు పెట్టుకోవాలి. తప్పు చేసిన వారికి తిప్పలు తప్పవు.
– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

# నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా, జగ్గంపేట జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం కొనసాగుతుంది. శుక్రవారం నాటికి 700 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్న నారా లోకేష్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సంఘీభావం తెలియజేసి నారా లోకేష్ ను ఘనంగా సత్కరించి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీసుకొచ్చిన కుంకుమను లోకేష్ నుదుటికి పెట్టి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాక్షస పరిపాలపై ఒక చరిత్ర ఆత్మకు నిర్ణయం తీసుకుని 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్రకు ఒక్కడే మొండిధైర్యంతో శక్తిని కూడగట్టుకొని, అంతకు మించిన ఆత్మవిశ్వాసంతో



నిప్పులు చీల్చుకుంటూ నింగికెగిరిన అతని పోరాటం అనన్య సామాన్యం. అతని జీవితం గొప్ప స్ఫూర్తిదాయకం. అతని విజయం ఈ చరిత్రకో రిఫరెన్స్. ఒక్కడే ఒంటరిగా పాదయాత్ర చేస్తూ, ఎన్ని ఒత్తిళ్ళు ఎదురైనా తలొగ్గకుండా రాజకీయాల్లో ఒక సరికొత్త ఒరవడిక సృష్టిస్తున్నాడు అంటే చాలా గొప్ప విషయం. పాదయాత్ర మొదలెట్టినప్పుడే ఊహించాము. చరిత్ర సృష్టించ బోతుంది అని, అంతకుమించి ఒక పార్టీ అధ్యక్షుడి కొడుకుగా తన రాజకీయ ప్రయాణంలో ఒక్కరోజు కూడా తనలో తాను రాజీ పడకుండా..ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతాల నుండి ఒక్క అడుగు వెనక్కి తగ్గకుండా తన జెండాను, అజెండాను జనంలోకి తీసుకెళ్ళిన తీరు, అతని నిజాయితీని నమ్మి తన జెండాను అజెండాను జనం ఓన్ చేసుకున్న తీరు. మరో ఇరవై ముప్పై ఏళ్లకు తెలుగుదేశం పార్టీకి తిరుగులేకుండా చేశాడని నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు విద్యావంతులు పట్టబద్ధులు తెలుగుదేశం వైపు చూస్తున్నారంటే లోకేష్ పోరాటం ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచిందని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. అనంతరం లోకేష్ తో కలిసి యువగళం పాదయాత్రలో అడుగులో అడుగేస్తూ ముందుకు నడిచారు.

# టిడిపి నేతలపై అక్రమ కేసులను నిరసిస్తూ బోండా ఉమ నిరసన కార్యక్రమం

విజయవాడ నున్న (పాయకాపురం) పోలీసు స్టేషన్ లో తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలపై అక్రమ కేసులను నిరసిస్తూ టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవస్థలు దుర్వినియోగం అనేది నిర్విరామంగా జరుగుతా ఉన్నదని ఆయన అన్నారు. అన్ని రకాలుగా రాజకీయ వేధింపులకు ఈ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకుల మీద తప్పుడు కేసులు పెడతున్నారని అనేకసార్లు హైకోర్టు సైతం అధికారులకు చివాట్లు పెట్టిన,డీజీపిని హైకోర్టుకు పిలిచి సెక్షన్ 151 అంటే నీకు అర్థం తెలుసా అని చదవమని చెప్పి గత డిజిపి గౌతమ్ సవాంగ్ ని కోర్టులో సెక్షన్ 151 విధివించారని ఆయన గుర్తు చేశారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో అనేకమంది ఐఏఎస్, ఐపిఎస్ లో డిఐజీలు అడిషనల్



డీఐజీలు ఇప్పటికే అనేకసార్లు కోర్టులో చివాట్లు తిన్న ఇంకా కొంతమంది పెయింటెడ్ పోలీస్ అధికారులు వాలి పద్ధతులు మార్చుకోవటం లేదన్నారు. ఈరోజు ఏదైతే ప్రజల సొమ్ముతో మీరు జీతాలు తీసుకుంటూ వైసీపీ నాయకులు ,వైసిపి ఎమ్మెల్యే వారి చేతులలో ఇవాళ పని చేస్తా ఉన్నారంటే ఇది దుర్మార్గమైనటువంటి అంశం అని ఆయన దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే అనేకసార్లు పోలీసు అధికారులకు మీ బెదిరింపులకు బెదిరే ప్రసక్తి లేదని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఉగాది సందర్భంగా ఆడపడుచులకు కానుకలు ఇస్తే దానికి మాజీ శాసనసభ్యున్నైనా తనమీద 3,4 సెక్షన్లు కేసులు పెట్టారని బొండా అన్నారు.




పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో 'ఇదేం కర్మ' కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేని. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ నాయకులు గుత్తా అనిల్ మాజీ ఎంపీపీ మోరు శ్రావణి మాజీ జడ్పీటిసి గారపాటి రామసీతా ,కుటుంబ శాస్త్రి , కన్నరావు, శ్రీను, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతే ఏకైక రాజధాని : ఎమ్మెల్సీ అనూరాధ

అమరావతిని ఏకైక రాజధానిగా ప్రభుత్వం ప్రకటించాలని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. పాదయాత్రలో మహిళా రైతులను ఇబ్బందులు పెట్టారని, రాజధానికి భూములు ఇచ్చిన రైతులను క్షోభపెడతారా అని ఆమె



ప్రశ్నించారు. విశాఖ ఆర్థిక రాజధాని అని నాటి టీడీపీ ప్రభుత్వం చెప్పిందని, అమరావతిలో ఇల్లు కట్టుకుంటానని ప్రతిపక్ష నేతగా జగన్ అన్నారని ఆమె గుర్తు చేశారు. విశాఖ రాజధాని అన్న వైసీపీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఛీ కొట్టారని, ఏపీకి ఏకైక రాజధాని అమరావతినే అని పట్టభద్రులు తీర్పు ఇచ్చారని ఆమె ఇప్పటికి ప్రభుత్వానికి గుర్తు చేశారు.

# టిడిపి ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న అభ్యర్థులను సన్మానించిన ప్రత్తిపాటి

ఇటీవల రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు మూడింటిని గెలుచుకున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్ , వేపాడ చిరంజీవి రావు, భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించగా ,శాసన సభ్యుల ఓటింగ్ ద్వారా ఎన్నిక అయిన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ గెలుపొందగా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సన్మానించారు. వైఎస్సార్సీపీ నాయకులే స్వయంగా సెమీ ఫైనల్స్‌గా అభివర్ణించిన ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం అభ్యర్థులు రానున్న సాధారణ ఎన్నికలకు రాష్ట్ర ప్రజలకు సరైన దిశానిర్దేశం చేశారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియజేశారు. మరో సంవత్సరం అధికారంలో ఉంటామని తెలిసి కూడా సొంత పార్టీ ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నమ్మే స్థితిలో లేరని.ఇక ప్రజలు ఎలా నమ్ముతారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజలలో వ్యతిరేకత



మొదలైందని ఈ ఎన్నిక ఫలితాల ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఒక స్పష్టమైన అవగాహన వచ్చిందని తెలిపారు. ముందస్తుగా ఎన్నికలకు వెళితే కొంత అయినా ప్రజా వ్యతిరేకతను నియంత్రించ వచ్చని ముఖ్యమంత్రి అపోహలో ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగిన నిన్నటి ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు ,మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా ,తుబాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సత్యకుమార్‌పై దాడి : అండమాన్ నేతల ఖండన

బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పై దాడిని అండమాన్ నికోబార్ తెలుగుదేశం పార్టీ నేతలు ఖండించారు. సత్యకుమార్ పై దాడితో వైసీపీ నైజం బయటపడిందన్న అండమాన్ నికోబార్ తెలుగుదేశం పార్టీ నేతలు వి.మాధవనాయుడు, ఎస్.మాణిక్యరావు, బిజి జార్జ్ ప్రకటనలో పేర్కొన్నారు. అమరావతిలో వైసీపీ చేసిన ఈ దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని వారన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అధికార పార్టీని ఇంటికి పంపించడం ఖాయం. హైకోర్టు నుండి మూడుసార్లు నోటీసులు అందుకున్న మంత్రి విడదల రజిని అధికారం ఉంది కదా అనే అహంకారానికి స్వస్తి పలకాలి.

- ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి



# తెనాలిలో ఉద్రిక్తత: పోలీస్ స్టేషన్ ఎదుట ఆలపాటి బైఠాయింపు



- తెనాలి కౌన్సిల్ సమావేశం రసాభాస
- తెనాలి పట్టణ మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ యుగంధర్‌పై దాడి
- దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సెక్షన్‌లు మార్చి కేసు నమోదుతో బైఠాయింపు విరమణ
- నేడు తెనాలి బంద్‌కు ఆర్యవైశ్య సంఘాల పిలుపు

గుంటూరు జిల్లాలోని తెనాలి కౌన్సిల్ సమావేశం ఉద్రిక్తంగా మారింది. టీడీపీ కౌన్సిలర్ యుగంధర్ పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేశారు. నవరత్నాలు పథకం పనుల్లో సింగిల్ టెండర్ ఆమోదం అంశంపై టీడీపీ సభ్యుడు అభ్యంతరం తెలుపగా... వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడకుండా కూర్చోవాలని ఎదురుదాడికి దిగారు. తనకు అవకాశం ఇవ్వలేదని చెప్పినందుకు వైసీపీకి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ దాడి చేశాడు.మిగిలిన కౌన్సిలర్లు అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఆగకుండా వెంటపడి పదేపదే దాడి చేశాడు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి నిరసనకు దిగారు. ఈరోజు జరిగిన తెనాలి కౌన్సిల్ సమావేశం ఫైటింగ్ సీన్‌ను తలపించింది. నవరత్నాలకు సంబంధించి పనులు చేసే వాటిలో సింగిల్ టెండర్‌ను ఆమోదించడాన్ని టీడీపీ సభ్యుడు యుగంధర్ కౌన్సిల్‌లో ప్రస్తావించారు. దీనిపై తనను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని చైర్మన్‌ను కోరారు. సింగిల్ టెండర్ అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చారంటూ యుగంధర్‌పై వైసీపీకి చెందిన కౌన్సిలర్లు మూకుమ్మడిగా దాడి చేశారు. వైసీపీ కౌన్సిలర్ అహ్మద్‌తో పాటు మరో ముగ్గురు కౌన్సిలర్లు కలిసి యుగంధర్‌ను కౌన్సిల్ మొత్తం పరిగెత్తిమ కుంటూ కొట్టారు. తోటి కౌన్సిలర్లు ఆపే ప్రయత్నం చేసినప్పటికీ.. వైసీపీ కౌన్సిలర్లు వెనక్కి తగ్గలేదు. కక్షపూరితంగా టీడీపీ కౌన్సిల్‌పై దాడికి పాల్పడ్డారు. గతంలో కూడా ఏదైనా ప్రజా సమస్యలపై టీడీపీ కౌన్సిలర్లు ప్రస్తావించిన ప్రతీసారి తెనాలి కౌన్సిల్ సమావేశంలో దాడులు జరిగిన పరిస్థితులు ఉన్నాయి. గత దాడులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్లే మరోసారి టీడీపీ కౌన్సిలర్ యుగంధర్‌పై వైసీపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. దాడి అనంతరం టీడీపీ కౌన్సిలర్లు చైర్మన్ పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర టీడీపీ నేతలు ధర్నా చేపట్టారు. ఆర్యవైశ్య సంఘాలు తెనాలి పట్టణ బంద్‌కు పిలుపునిచ్చాయి.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ నెల శుభాకాంక్షలు



విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు ఎం ఎస్ బేగ్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ నెల శు భాకాంక్షలు తెలియజేస్తూ ఈ పవిత్రమైన రంజాన్ నెలలో యావత్ ముస్లిం సమాజం ఈ నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాసాలు ఉంటూ రాత్రి పూట తరవీహ్ నమాజు, దాన ధర్మాలు చేస్తూ అల్లాహ్ మరియు దైవప్రవక్త చూపించిన సన్మార్గంలో గడుపుతారని చెప్పారు. ఈ సందర్భంగా రేపు ఆదివారం తేదీ 02-04-2023 సాయంత్రం 5:00 గం.లకు భవానీపురం కుమ్మరిపాలెం ఈద్గహ్ గ్రౌండ్స్ నందు భారీ ఎత్తున నిర్వహించనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేయుచున్న మన విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు మరియు ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ రంజాన్ నెలలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేయడం చాలా ఆనందకరమని తెలిపారు. కావున ప్రతి మైనారిటీ సోదరసోదరిమనులు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

## జగన్ నియంత పోకడలను ప్రజలు భరించే పరిస్థితి లేదు: ప్రత్తిపాటి



రాష్ట్రంలో ఇసుక పాలసీని ఇప్పటికి మూడుసార్లు మార్చారు అయినా పేదవాడికి ఇసుక అందడం లేదు పదివేల రూపాయలకు దొరికే ఇసుక ఇప్పుడు 70 వేల రూపాయలకు పక్క రాష్ట్రాలకు అమ్ముతున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తరఫున గెలిచిన ప్రజా ప్రతినిధులు అక్రమ ఇసుక వ్యాపారంతో వేల కోట్ల రూపాయలకు పడగలెత్తారు. వైసిపి అట్టహాసంగా ఇచ్చిన పేదలకు పట్టాలలో ఇళ్లు కట్టాలంటేనే లబ్ధిదారులకు ఇసుక దొరకడం లేదు పేదలకు ఇసుక అందుబాటులో లేకుండా చేసి ఇసుక ధరలు పెంచి వారు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేకుండా చేశాడు. ఆంధ్రప్రదేశ్లో నిరుపేదలకు ఇల్లు లక్షల్లో ఇల్లు కడుతున్నామంటూ అట్టహాసంగా ప్రకటనలు ఇచ్చి ఇప్పటివరకు కనీసం పదుల సంఖ్యలో కూడా ఇల్లు పూర్తి కాకపోవడానికి పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రి ప్రకటించారు. చివరకు మీ అరాచకాలను తట్టుకోలేక మొన్న జరిగిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో చదువు కున్న వారు స్పష్టమైన తీర్పునిచ్చారు చివరకు మీ శాసనసభ్యులు మీకు వ్యతిరేకంగా ఓటు వేశారంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుం ది. రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి రావడం ఖాయం అధికార పార్టీని ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు

## టీడీపీ కౌన్సిలర్ పై వైసీపీ కౌన్సిలర్ దాడి వైసీపీ రౌడీ పాలనకు నిదర్శనం: రాకేష్

తెనాలిలో టీడీపీ కౌన్సిలర్ యుగంధర్ పై వైసీపీ కౌన్సిలర్ దాడి చేయటం జగన్ రౌడీ పాలనకు అద్దం పడుతోందని తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండి రాకేష్ అన్నారు. కౌన్సిల్ లో గడప గడపకు పనుల్లో టెండర్ ఆమోదంపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా? ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా వైసీపీ నేతల తీరు ఉంది. శాసన సభలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష ఎమ్మెల్యేల్ని బూతులు తిడుతూ దాడులకు పాల్పడుతున్నారు. మరోవైపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో వైసీపీ కౌన్సిలర్లు ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లకు పై దాడులకు తెగబడుతున్నారు. జగన్ రెడ్డి అండతోనే వైసీపీ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న సంగతి వైసీపీ నేతలు గ్రహించాలి. అధికారం ఉంది కదా అని బరి తెగిస్తే భవిష్యత్ లో ప్రజల చేతిలో బడితె పూజ తప్పదన్నారు.



## అన్నసమారాధనలో పాల్గొన్న మండలి

సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా కోడూరు మెరక గౌడ పాలెం రామాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో మాజీ ఉపసభపతి మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీరామచంద్రమూర్తిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దుస్సాలువాలతో మండలిని సత్కరించారు.



అవినీతిలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలైనా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదు. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ నేతలు ఆరితేరారు. రాష్ట్రాన్ని గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చారు.

- పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

## తిరుమల పవిత్రను భ్రష్టుపట్టిస్తున్న వైసిపి ప్రభుత్వం

### జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొండపై డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని. తిరుమల పవిత్రను బ్రష్టు పట్టిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు. జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ మాఫియా కు అడ్డాగా మారిందని, దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క ఆంధ్ర లోనే 26% శాతం గంజాయి పట్టు బడటం వైసీపీ నేతల అవినీతి కి పరాకాష్ట అని విమర్శించారు. ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి జగన్ అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపానం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం సీసా ముట్టుకుంటే షాక్ కొట్టి అది తాగిన వ్యక్తి అనారోగ్యం బారిన పడుతున్నారని వారి కుటుంబాల వారు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేసారని విమర్శిం చారు. రాష్ట్రంలో 28. లక్షల పేదలకు ఇళ్ల స్థలాలు అని ఇప్పటి వరకూ కనీసం 35% శాతం ప్రజలకు ఇవ్వలేదని విమర్శించారు. ఇళ్ల స్థలాలు కొనుగోళ్లలో వేల కోట్ల రూపా యలు అవినీతి జరిగిందని, ఈ అవినీతి లో ముఖ్యమంత్రి స్థాయి నుంచి వైసీపీ నేతలు అందరికీ భాగస్వామ్యం ఉందని నూకసాని ఆరోపించారు. రాష్ట్రలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాధ్యత కలిగిన చదువుతున్న ప్రతి ఒక్కరూ ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని నూకసాని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయినా కూడా వైసీపీ నేతలకు సిగ్గు రాలేదని నూకసాని విమర్శించారు. టీడీపీ మాకు ఆఫర్ ఇచ్చిందంటే మాకు ఆఫర్ ఇచ్చిం దని వైసీపీ ఎమ్మెల్యేలు ఎగబడి మరీ ప్రకటనలు ఇస్తున్నారని. జగన్ ప్రాపపకం కోసం వైసీపీ ఎమ్మెల్యేలు అబద్ధాలు ఆడడం లో ఆరితేరి పోయారని నూకసాని దుయ్య బట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల లో వైసీపీ ఓటమి తర్వాత రాష్ట్ర ప్రజల్లో నూతన ఉత్సాహం పెరిగి రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఈ రాక్షస పాలనకు ఎప్పుడు చరమ గీతం పాడదామా అని ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొందని నూకసాని అన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకొని రావాలంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయుడం ఖాయమని నూకసాని స్పష్టం చేశారు. లోకేష్ యువగళం పాద యాత్ర ఎలాగైనా ఆపాలని ప్రయత్నించి వైసీపీ నాయకులు విఫలం అయ్యారని నూకసాని విమర్శించారు. లోకేష్ పాద యాత్ర కు యువత, సామాన్య మధ్య తరగ తి ప్రజల నుండి కూడా మరింత ఆదరణ లభిస్తోందని నూకసాని బాలాజీ అన్నారు.

## మాల్యాద్రి తమ్ముడిని, వారికుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి



కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇగుటూరు మాల్యాద్రి తమ్ముడు అయిన కొత్తపల్లి వాస్తవ్యులు ఇగుటూరు మహేష్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా నెల్లూరు లోని అపోలో ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారని తెలిసి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. వీరితోపాటు ఇగుటూరు దత్తాత్రేయ, మహేంద్ర, వెంకటేశ్వర్లు, సతీష్, సుల్తాన్, వరప్రసాద్, భరత్, ప్రసాద్, వెంకట్రావు, మదన్ తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నలుగురు సభ్యులను మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి భూమినేని వందనదేవి



పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో 'ఇదేం కర్మ' కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేని. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ నాయకులు గుత్తా అనిల్ మాజీ ఎంపీపీ మోరు శ్రావణి మాజీ జడ్పిటీసి గారపాటి రామసీతా ,కుటుంబ శాస్త్రి , కన్నరావు, శ్రీను, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



సీఎం జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో పయనిస్తుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నాడు బొల్లాపల్లి మండలంలోని మూగ చింతలపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక అధ్యక్షతన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జీ.వి ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి జగన్ రెడ్డి అరాచక పాలన తీవ్ర సంక్షోభానికి దారితీస్తుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## అందరికీ ఆదర్శప్రాయుడు ఎమ్మెల్యే గద్దె

- ముఖ్యమంత్రి పదవి జగన్ సొంత ప్రయోజనాలకేనా?
- ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కొల్లు రవీంద్ర, గద్దె అనురాధ



రాజకీయ నాయకుడు అనే వారు ఏవిధంగా పనిచేయాలనేది, ఏ విధంగా ఉంటే ప్రజలు ఆశీర్వదిస్తారు అనడానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిదర్శమని, గద్దె రామమోహన్ ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. శుక్రవారం ఉదయం 14వ డివిజన్ దర్శిపేటలోని రాజరాజేశ్వరి కళ్యాణమండపంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గద్దె రామమోహన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, గద్దె అనురాధలు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 550 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 450 మందికి కళ్ళజోళ్ళు, 80 మందిని కంటి ఆపరేషన్లకు డాక్టర్లు సూచించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి కేశినేని శివనాథ్ ఏర్పాటు చేసిన మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తాను ప్రత్యక్ష రాజకీయాలలోకి రాకముందు నుంచి కూడా గద్దె రామమోహన్ చేసే సేవ కార్యక్రమాలపై జిల్లాలో ఎంతోమంది చెప్పటం చూశానని, గద్దె రామమోహన్, తన మామ నడకుదిటి నరసింహారావులు సమకాలిక రాజకీయాలు చేశారన్నారు. గద్దె రామమోహన్ ఒక నిబద్ధతో, క్రమశిక్షణతో, అంకితభావంతో రాజకీయాలు చేస్తారని, ఆయన జీవన శైలి కూడా అందరికంటే భిన్నంగా ఉంటుందని, తెల్లవారుజామున 3 గంటకే లేచి వ్యాయామాలు చేయడం, డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

తాను పుట్టపర్తి అభివృద్ధి కోసం ఏమి చేశానో వివరిస్తాను. ఇదే వైకాపా ప్రభుత్వంలో పుట్టపర్తి అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు చెప్పాలి. పుట్టపర్తి అభివృద్ధి పై పేటెంట్ హక్కులు తెలుగుదేశం పార్టీకే ఉన్నాయి. - పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి



## అమీన్ తీర్ దర్గాను దర్శించుకున్న బాబు రాజేంద్రప్రసాద్



రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా కడపలోని అమీన్ తీర్ దర్గాను దర్శించుకున్న పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే ఇండియాలోనే రెండో అతిపెద్ద మసీదు అయినటువంటి " కడప లోని అమీన్ తీర్ పెద్ద దర్గా ను " ముస్లిం మత పెద్దలు, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులతో కలిసి దర్శించుకున్న రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు అని. ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించి, కటిక ఉపవాసాలు ఉంటూ ఈ నెల అంతా అల్లాను ప్రార్థిస్తారని, అలాగే ఈరోజు ఎంతో ప్రసిద్ధిగాంచిన ఇండియాలోనే రెండో అతిపెద్ద దర్గా అయినటువంటి అమీన్ తీర్ పెద్దదర్గాను దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ్ యాదవ్, కుప్పాల సుబ్బయ్య దర్గా పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు స్కూల్ కిట్లను అందజేసిన బత్యాల

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాజంపేట మండలం సున్నపురాళ్లపల్లె గ్రామం లోని అంగన్ వాడి స్కూలు నందు విద్యార్థులకు పలక, బలపంకట్ట, నోటుబుక్కులు,పెన్ను,పెన్సిల్, షార్ప్ నర్ కిట్ లను వేంపల్లి బాష, పట్టణ తెదేపా ప్రధానకార్యదర్శి అబూబకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు హాజరై విద్యార్థులకు స్కూల్ కిట్ లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో రచ్చబండ దగ్గర బత్యాల గారు



సమావేశమై వారితో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, రేవూరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో టిడిపిలోకి 100 కుటుంబాలు చేరిక



కమలాపురం మండలంలోని జంబాపురం పంచాయతీలోని గొల్లపల్లె, జి. కొత్తపల్లి , జంబాపురం గ్రామాల్లో సుమారు 100 కుటుంబాలు టీడీపీ లో చేరారు. పార్టీలో చేరిన తెదెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి వారందరిని సాదరంగా స్వాగతం పలికారు. పుత్తా నరసింహారెడ్డి గెలుపునకు సాయి శక్తుల కృషిచేసి గెలిపిస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఎటువంటి సమస్యలు వచ్చినా తాను పార్టీ మీకు అండగా ఉంటుందని పుత్తా నరసింహారెడ్డి భరోసా ఇచ్చారు.

## పుట్టపర్తి అభివృద్ధిపై సవాలుకు రెడీ

పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు దోచుకుంటున్నారో తేల్చుకుందాం రా అని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సవాలు విసిరారు. ఏప్రిల్ 1వ తారీఖున శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని సత్యమ్మ తల్లి దేవస్థానం కూడలిలో తాను, తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధంగా ఉంటామని, తాను పుట్టపర్తి అభివృద్ధి కోసం ఏమి చేశానో వివరిస్తాను అని, ఇదే వైకాపా ప్రభుత్వంలో పుట్టపర్తి అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని



డిమాండ్ చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అవినీతి పై యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ చేసిన విమర్శలకు తాము కట్టుబడి ఉన్నామని, ఆ దేవస్థానంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నా మని, అదే చోటుకు వచ్చి శ్రీధర్‌రెడ్డి కూడా ప్రమాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సవాలు విసిరింది కూడా ఎమ్మెల్యే అని, మేము సిద్ధం గా ఉన్నామని, అదే మాటకు కట్టుబడి శ్రీధర్ రెడ్డి కూడా అక్కడకు చేరుకోవాలని డిమాండ్ చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### రథోత్సవంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం కోడూరు గ్రామంలో వెలసిన శ్రీ సీత రామ కల్యాణోత్సవం, స్వామి వారి రథోత్సవంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం వారి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, చిలమత్తూరు మండల కన్వీనర్ రంగా రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బెవినహళ్లి ఆనంద్, తెదేపా సీనియర్ నాయకులు అంజినప్ప, రమంజినమ్మ, శ్రీదేవి, ప్రమీల, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



### యువగళం రూట్‌మ్యాప్ పరిశీలన

నారా లోకేష్ యువగలం పాదయాత్ర అనంతపురం నగరంలో రూట్ మ్యాప్ ని పరిశీలిస్తున్న జిల్లా అధ్యక్షుడు కాల్వ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ మేయర్ సాకేగంపన్న తదితరులు.



జెముదుమాడు గ్రామానికి చెందిన వికలాంగుడు మత్తే శాంతారావుకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహకారంతో మండల పార్టీ నాయకులు త్రి సైకిల్ ను బహూకరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన కోటిరెడ్డి,గుదిబండి గోవర్ధన్ రెడ్డి, భీమవరపు కోటిరెడ్డి, ఆరే శేఖర్, విస్సారపు శ్రీనివాసరావు, చిమటా సూర్య ప్రకాష్, జెముదుమాడుకు చెందిన సిద్దెల రత్నబాబు, సిద్దెల పోతయ్య, గల్లే గంగాధర్, సిద్దెల హరీష్, సిద్దెల ఆదిత్యలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



"మీ పెన్షన్లే కాదు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది పెన్షన్లు కట్ చేశారు. మరో ఆరు లక్షల పెన్షన్లు లేపేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధం అవుతుంది. అర్హులైన అందరికీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు అందజేస్తాం"

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## అర్హులకు అందని మూడు చక్రాల వాహనాలు



విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మూడు చక్రాలు వాహనాలు పంపిణీకి సంబంధించి విడుదల చేసిన జాబితాలో అర్హులకు చోటు లేకుండా పోయిందని గరుగుబల్లి మండల టిడిపి కన్వీనర్ మధుసూదనరావు, రాంబాబు, విజయంకుశం అన్నారు.

ఈ జాబితాలో అర్హులైన ప్రతిభావంతులు చాలామందికి చోటు లేకుండా పోయిందని దీనిపై వెంటనే సమగ్ర విచారణ చేసి అర్హత కలిగిన వారికి న్యాయం చేయాలన్నారు. లేకపోతే తెలుగుదేశం పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## 'పేదల ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యం'

గోపాలపురం నియోజవర్గం మండల కేంద్రమైన గోపాలపురంలో శుక్రవారం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్‌లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేదలు, వృద్ధులకు 300 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని.. పేదలకు ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.

## నీలంపుట్టులో మన్యం బంద్



బోయలను ఎట్టి పరిస్థితుల్లో ఎస్టీ జాబితాలో చేర్చొద్దని నీలంపుట్టు గిరిజనులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఆదివాసి జేఏసీ సంఘాల పిలుపు మేరకు హుకుంపేట మండలంలోని నీలంపుట్టు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు స్వచ్ఛందంగా బంద్ చేపట్టారు. గిరిజనులు మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో అంచలంచేలుగా ఎదిగిన బోయాలను రాష్ట్ర ప్రభుత్వం ? ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# లోకేష్ పాదయాత్ర విజయవంతం: సవితమ్మ

శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సక్సెస్ అవ్వడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సవితమ్మ మాట్లాడుతూ పాదయాత్ర విజయవంతంకు సహకరించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు, యువత కు, అభిమానులకు, పోలీస్ వారికి, మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్రతో యువనేత నారా లోకేష్ బాబు అన్ని వర్గాల



ప్రజలతో మమేకం అయ్యారన్నారు. కొంతమంది పనిగా పెట్టుకొని లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరనను చూసి ఓర్వలేక లేని పోనివి మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములలో పరిశ్రమలు నెలకొలపుతామన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని సవితమ్మ తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టును ఏటీఎం చేసింది ఎవరు: గోరంట్ల

పోలవరం ప్రాజెక్టును ఏటీఎం చేసింది ఎవరో ఢిల్లీ నాయకులు చెప్పాలని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు. ఈ మేరకు ఎమ్మెల్యే గోరంట్ల శుక్రవారం ఒక ప్రకటన చేశారు. సుమారు నాలుగు వందల కోట్ల ఖర్చుతో కట్టిన డయాఫ్రమ్ వాల్‌కి రెండు వేల కోట్లు రిపేర్లు ఏంటో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వివరించాలని అన్నారు.



## బండలాగుడు పోటీలను ప్రారంభించిన గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్



ప్రకాశం జిల్లా, కంభం మండలంలోని లింగోజిపల్లె గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ ఉపదేశ రామస్వామి వారి 59వ వార్షిక కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ రెడ్డి కి మేళాతాలాలతో పూలమాల శాలువా వేసి ఘన స్వాగతం పలికారు. మొదటగా ఆలయంలో సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీల్లో పాల్గొని మొదటి జత ఎద్దులతో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన తమ్ముళ్లు

కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రమాణ స్వీకార వేడుకకు భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు వెలగపూడికి శుక్రవారం తరలి వెళ్లారు. నాగేశ్వరరావు , శ్రీకాంత్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో వెలగపూడిలో జరుగునున్న ప్రమాణ స్వీకారానికి 50 కి పైగా వాహనాల్లో తరలి వెళ్లారు.



# సంపాదకీయం

పార్టీ పాటలు

## అమరావతి రైతుల పోరాట పటిమ శ్లాఘనీయం

సమస్యల పరిష్కారానికి ఆందోళన జరగడం సహజం అవి కొన్ని రోజులు, వారాలు నెలలు సంవత్సరాలు జరుగుతుంటాయి. దేశ రైతాంగం తమ డిమాండ్ల సాధనకు ఢిల్లీని చుట్టుముట్టి చేసిన సుదీర్ఘ పోరాటం ఏడాది పాటు సాగి రికార్డు సృష్టించింది. వారి ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి కొత్త వ్యవసాయ చట్టాలను ఉప సంహరించుకుంది. ఇదే సుదీర్ఘ ఉద్యమం అనుకుంటే ఏపీ రాజధాని అమరావతికి భూములు ఇచ్చి వయవంచనకు గురైన అన్నదాతలు చేపట్టిన మహోద్యమం 1200 రోజులకు చేరుకొని రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అక్షరాలతో లిఖితమైంది. విధి లేని పరిస్థితుల్లో మొదలైన ఈ రైతు ఉద్యమం వారి పోరాటం, త్యాగాలు, ఆత్మబలి దానాలతో రాష్ట్ర ప్రజలందరి మహోద్యమంగా రూపు దాల్చింది. ఇంత కాలం పాటు మొక్కవని దీక్ష, మహోన్నత లక్ష్యంతో పోరాటం చేస్తున్న రాజధాని రైతులను హృదయపూర్వకంగా అభినందించాలి. వారి త్యాగనిరతిని, పట్టుదలను మనసారా శ్లాఘించాలి. రాష్ట్ర రాజధాని కోసం వేలాది ఎకరాలు ఇచ్చి దగా పడిన రైతులు, మహిళలు, ప్రజలు ప్రారంభించిన ఉద్యమాన్ని మేము సైతం అంటూ రైతు కూలీలు, దళిత బహుజనులు, మైనార్టీ వర్గాల వారు ఏకమై ఉరకలెత్తించారు. పోలీసుల నిర్బంధాలు, కవాతులు, లాఠీల కరాళ నృత్యాలు, దేహంపై రక్తమోడుతున్న గాయాలు ఏవి వారి పోరాట పటిమను దెబ్బతీయ లేకపోయాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల పరిధిలోని 34,232 ఎకరాలను 29,881 మంది రైతులు భూసమీకరణ కింద ఇచ్చారు. వారిలో 5 ఎకరాలలోపు వారు 8,500 మంది. ఎకరం లోపు భూమి ఉన్నవారు 20 వేలమంది మంది ఉన్నారు. రాజధాని నిర్మాణంకై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న క్రమంలో 2019 డిసెంబర్ 17న ముఖ్యమంత్రి జగన్ శాసనసభలో మూడు రాజధానులు ప్రకటన చేయడం వారికి శరాఘువతంలా మారింది. ఆ మరునాడే డిసెంబర్ 18న రాజధాని ఉద్యమం ఊపిరి పోసుకుంది. 2021 నవంబర్ 1న చేపట్టిన న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర ఉద్యమ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది. అమరావతి ప్రజలందరి రాజధాని అని చాటి చెప్పింది. నవంబర్ 1 హైకోర్టు నుంచి డిసెంబర్ 17న తిరుమల వరకు 57 రోజులు పాటు రైతులు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర సమయంలో వారు ఎన్నో ఆటంకాలు, అవరోధాలు ఎదురైన లెక్క చేయకుండా పాదయాత్రను దిగ్విజయం దిగ్విజయంగా పూర్తి చేసి తిరుమలేశునికి విన్నపాన్ని స్వయంగా నివేదించారు. అనంతరం రాజధాని నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి వరకు తలపెట్టిన మరో మహోన్నత యాత్ర రైతుల దీక్షను యావద్దేశానికి చాటి చెప్పింది. మూడు రాజధానుల చట్టాన్ని కొట్టివేస్తూ అమరావతిని అభివృద్ధి చేయాలని మార్చి 4న హైకోర్టు చారిత్రక తీర్పు వెలువరించింది. మూడు నెలల్లోగా రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వాలని, ఆరు నెలల్లో రాజధానిలో మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మొండి ప్రభుత్వం హైకోర్టు తీర్పును ఖాతరు చేయకుండా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తమ మహోద్యమం 1200 రోజులకు చేరుకున్న సందర్భంగా దగా పడ్డ రైతులు-దోపిడీకి గురవుతున్న ఆంధ్ర ప్రజలు అనే కార్యక్రమాన్ని నిర్వహించి తమ పోరాట స్ఫూర్తిని లోకానికి చాటి చెప్పారు.

# పదే, పదే జగన్ ఢిల్లీ పర్యటనలు ఎందుకోసం ?

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెంట,వెంటనే ఎందుకు ఢిల్లీకి వెళుతున్నారు? నిజంగా విభజన హామీలు అమలు కోసమేనా? లేక సీబీఐ కేసులు మాఫీ కోసమా? అన్న అనుమానం కలుగుతుంది రాష్ట్ర ప్రజలకు. అత్యవసరం అయితే తప్ప ప్రధాన మంత్రిని పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు కలిసే అవకాశం రాదు. మార్చి 17వ తేదీన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను పక్కన పెట్టి ఆగ మేఘాల మీద ప్రధాని నరేంద్ర మోడీ ని.కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను కలిసిన సియం జగన్ రెడ్డి మళ్లీ వారం రోజుల వ్యవధి లోనే విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీ 20 సదస్సుకు వెళ్లి నట్టే వెళ్లి అక్కడ నుంచి జగన్ రెడ్డి మార్చి 29న ఢిల్లీకి వెళ్లి ఎందుకు హోమ్ మంత్రి ని ఎందుకు కలవాల్సివచ్చిందో ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం వుంది. మీడియాకు మాత్రం విభజన అంశాలపై వారికి వినతి పత్రం ఇచ్చినట్లు ప్రకటనలు ఇస్తున్నది. కానీ సియం ఢిల్లీ పర్యటనలు పై ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు నమ్మశక్యంగా లేవు. వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి ని సీబీఐ అరెస్టు చేసే అవకాశం ఉండటం ఒకటి.వివేకా హత్య కేసులో సీబీఐ అధికారిని మార్చడం,సత్వర విచారణ కోసం కొత్తగా విచారణ బృందాన్ని ఏర్పాటు చెయ్యడం వంటి పరిణామాలు జగన్ పర్యటనలో ముడిపడి ఉన్నట్లు అర్ధం అవుతుంది. నాలుగేళ్లుగా రాష్ట్ర సమస్యలు పేరుతొ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రధానిని,కేంద్ర మంత్రులను కలుస్తున్నారు తప్ప సాధించిన ఫలితం ఏమిటి? విభజన హామీలు పై వినతిపత్రాలు సమర్పిస్తూ జగన్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు విడుదల చేస్తున్నారు.నాలుగేళ్లలో జగన్ రెడ్డి దాదాపు 20 సార్లు ఢిల్లీ వెళ్లి నట్లు సమాచారం.వెళ్లిన ప్రతిసారి అవే అభ్యర్ధనలతో తేదీ లు మార్చి అవే ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఏమి సాధిస్తున్నారని ప్రజలు,రాజకీయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ శు న్య హస్తాలతో తిరిగి రావడం తప్ప ఏరోజూ కూడా తాను రాష్ట్రానికి ఈ హామీ సాధించుకొచ్చానని జగన్ గర్వంగా చెప్పుకొన్న పరిస్థితి లేదు. ఏనాడు విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయకుండా జగన్మోహన్ రెడ్డి తన కేసుల కోసం కేంద్ర పెద్దలకు సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తున్నది నిజం కాదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదాతో రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఉద్యోగాలు, పరిశ్రమలు వస్తాయని ఊదరగొట్టిన జగన్ రెడ్డి నేడు ప్రత్యేక హోదా పై కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదు?జగన్ ఢిల్లీ వెళ్ళేది విభజన హామీలు అమలుకోసం అని చెబుతారు.కానీ మొరపెట్టుకొనేది తనపై వున్న సీబీఐ కేసులు నిర్వీర్యం కోసం,బాబాయి వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ని కాపాడటం కోసం, అదనపు అప్పులు తెచ్చుకోవడానికి అనుమతి కోసం ప్రధాని మోదీతో, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సమావేశమవుతున్నారని ప్రచారం జరుగుతోంది. సియం జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్లి హోంమంత్రిని కలవగానే సీబీఐ విచారణ వేగం తగ్గిపుతుంది. కేంద్ర ప్రభుత్వం పట్ల జగన్మోహన్ రెడ్డి మెతక వైఖరి అవలంభిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను బలిపీఠం పైకి నెట్టారు.ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా అర్ధం అవుతున్నా కేంద్రానికి మోకరిల్లి జగన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు విభజన హామీలు అమలుకోసం మా ఎంపీలు రాజీనామా చేస్తారు అని బెదిరించిన జగన్ రెడ్డి, నేడు విభజన హామిలు అమలుకోసం తన ఎంపీలతో ఇప్పుడు ఎందుకు రాజీనామా చేయించడం లేదు? 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించి తీరుతామంటూ రాష్ట్రమంతా పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి హోదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి ప్రత్యేక హోదా అక్కరలేదా? 31 మంది ఎంపీలు ఉండి రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నా, ప్రజా ప్రయోజనాలకు హాని చేస్తున్నామీ కేసుల మాఫీ కోసం కేంద్ర ప్రభుత్వం పట్ల జగన్మోహన్ రెడ్డి మెతక వైఖరి అవలంభిస్తున్నారు. ఆ మధ్య విశాఖ బహిరంగ సభలో ప్రధాని మోదీ తో ప్రత్యేక అనుబంధం వుంది అన్నారు సియం జగన్ రెడ్డి. మరి ప్రత్యేక అనుభంధంతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ కి. ప్రజలకి సంక్రమించిన హక్కులలో ఏ ఒక్కదానిని కేంద్రం అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీస్తుంటే నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రయోజనాలు ఏమి కాపాడారు? ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మురిసి పోవడం తప్ప రాష్ట్రం కోసం ఆ అనుబంధాన్నిఉపయోగించి జగన్ రెడ్డి చేసిన మేలు ఏమిటి? మోదీ తో ఏర్పరుచుకున్న ప్రత్యేక అనుబంధాన్ని తనపై ఉన్న,అవినాష్ రెడ్డి పై వున్న సీబీఐ కేసులు నీరుకార్చడానికి ఉపయోగించు కొంటున్నది నిజంకాదా? మీరు ఇరువురు అనుభంధాలతో రాజకీయ.వ్యక్తిగత కేసుల ప్రయోజనాలు నెరవేర్చు కొంటే మధ్యలో రాష్ట్రం, ప్రజల గతి ఏమి కావాలి? మీరు ఇరువురు ఒకరి కొకరు ఉపయోగపడుతూ ఎవరి లాభాలు వారు చూసుకుంటే సరిపోతుందా?రాష్ట్రానికి కేంద్రం దయదలిచి ఇచ్చిన వరాలు కావు. ప్రత్యేక హోదా,పోలవరం, రైల్వే జోన్ విషయంలో కేంద్రం పట్టించుకోక పోయినా చూస్తూ వున్నారు తప్ప ఎన్నడన్నాజగన్ రెడ్డి నోరు మెదిపారా?పోలవరానికి కేంద్రం కల్పిస్తున్న అడ్డంకులపై నిలదీసి పోరాడి నిధులు సాధించి సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోంది.కేంద్రాన్ని నిధులడుగుతున్నాం అని చేతులు దులుపు కొంటున్నారు.ఈ మధ్య అసెంబ్లీ సాక్షిగా చేసిన పనులకు రూ.2,600 కోట్లు కేంద్రం చెల్లించాలని జగన్ రెడ్డి వెల్లడించగా, కేంద్రం ఇచ్చింది 828 కోట్లు మాత్రమే. కొత్త డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుంది కాబట్టి ఈ లోపు అత్యవసరంగా రూ.15 వేల కోట్లివ్వండని అడిగితే కొత్త డిపిఆర్‌ను బుట్టదాఖలు చేశామని కేంద్రం లేఖ పంపింది. కేంద్రం ఈ విధంగా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా గట్టిగా ఒత్తిడి చేసి ఎందుకు నిలదీయరో సమాధానం చెప్పాలి. అంతే కాదు నిర్వాసితుల పునరావాసంపై కూడా మొదటిదశ,రెండవ దశ అంటూ వక్ర భాష్యాలు చెపుతున్న కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వంత పాడటం ఏమిటి? జాతీయ హోదా వున్న పోలవరం ప్రాజెక్టు పై కేంద్రం మొదటి వివాదాస్పదం చేస్తుంది.అయినా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని నిలదీసే ధైర్యం లేక వినతి పత్రాలతో సరిపెడుతుంది. విభజన హామీల అమలు కోసం గత నాలుగేళ్లుగా జగన్ రెడ్డి ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రికి.కేంద్ర మంత్రులకు విన్నవిస్తున్నా కేంద్రం ఏ మాత్రం స్పందించడం లేదు. జగన్ రెడ్డి చేస్తున్న ఢిల్లీ పర్యటనల్లో రాష్ట్ర ప్రయోజనాలు కన్నా ఆయన స్వార్ధ ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని ప్రశ్నించే.ఎదిరించే ధైర్యం లేక నాలుగేళ్లుగా తనపై వున్న సీబీఐ కేసుల కోసం కేంద్రానికి మోకరిల్లుతూ విభజన అంశాలపై వినతి పత్రాలు ఇస్తున్నామనడం ఎవర్ని మోసం చెయ్యడానికి?రాష్ట్రానికి చట్ట ప్రకారం హక్కుగా రావలసిన వాటికి ఎగనామం పెట్టడమే కాకుండా రాష్ట్ర ప్రజల విలువైన సంపద అయిన గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టులను అదానీకి అప్పగించారు.



నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రజావాణి



ఈ రాష్ట్రం కోసం, ఆంధ్రుల కలల రాజధాని ఒకే రాజధాని అమరావతిగా కొనసాగించాలని 1200 రోజులుగా 5 కోట్ల ఆంధ్రుల తరపున పోరాటం చేస్తున్న అమరావతి రైతులు, రైతు బిడ్డలు, పోరాట సంఘాల సభ్యులు అందరికి పేరు పేరున ధన్యవాదాలు. - ధూళిపాళ్ల నరేంద్ర





## నేనున్నాను...

ప్రజలకు ఏ కష్టమొచ్చిన నేనున్నాంటూ వెంటనే అక్కడి వెళ్లి బాధితులకు ధైర్యం చెప్పి తన వంతు సాయం చేయడమే నాయకుని లక్ష్యం. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆకోవకు చెందినవారే అనడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనం.. ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళ 24 గంటలుగా మోటార్లు పోయి తాగడానికి కాదు కదా కనీసం వాడకానికి నీరు లేక ఇబ్బంది పడుతున్న బాధితులకు నుండి రాత్రి ఫోను రావడంతో ఆయనే స్వయంగా మోటర్ల రిపేరు మరియు వాటర్ ట్యాంకులను పర్యవేక్షించారు.

# సైకిల్ రావాలి... సైకో పోవాలి: బోడే ప్రసాద్



అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ పాలన పోయి చంద్రబాబు పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మండల పరిధిలోని బోళ్లపాడు గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహిందారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం అంతా చంద్రబాబును సీఎం చేయడం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడున్నరేళ్ల జగన్ పాలన విధ్వంకర, దోపిడీ పాలనపై సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. అరాచక, ఆటవిక, అప్రజాస్వామిక పాలనను అంతమెందించేందుకు నియోజకవర్గ ప్రజలు ముందడుగు వేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానికనేతలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు అవినీతిమయం: ఆలపాటి



మాజీ మంత్రి ఆలపాటి రాజా వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా అవినీతి మయమని, ఇళ్ళ స్థలాల సేకరణ కోసం వైసీపీ ఎమ్మెల్యేలే ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. జిల్లాలో ఒక్కో వైసీపీ ఎమ్మెల్యే రూ. 150 కోట్ల చొప్పున మొత్తం 7 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. పేదవాడికి కేవలం 44 గజాలు మాత్రమే ఇచ్చారని. టిడ్కో గృహాలను పేదలకు ఎందుకు పంచలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆలపాటి రాజా డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో 12 లక్షల ఇళు నిర్మించి పేదలకు ఇచ్చామన్నారు. లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసి తిరిగి మళ్ళీ ప్రభుత్వం తీసుకుంటోందని విమర్శించారు. ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయకుండానే ఈఎంఐలు వసూలు చేస్తున్నారని, సంక్షేమం పేరుతో పేదవాడికి ద్రోహం చేశారని, అభివృద్ధి పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆలపాటి రాజా ఆరోపించారు.

# జగన్‌వి అన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలే: కన్నా



రాజధాని అమరావతి కోసం రైతులు చేపట్టిన ఉద్యమం 1200 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ రైతుల దీక్షా శిబిరానికి చేరుకుని రైతుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... ప్రస్తుత అధికార పార్టీ తప్ప అన్ని పార్టీలు అమరావతి కోరుకుంటున్నారన్నారు. ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన జగన్ రాష్ట్ర భవిష్యత్తును కట్ట గట్టి కృష్ణాలో పారేశారని విమర్శించారు. జగన్‌కు మూడు రాజధానులు కట్టాలని లేదని... కేవలం దేశంలోనే అత్యంత ధనికుడు అయిన నాయకుడు కావాలని... దానికి ఉదాహరణ ఇసుక పాలసీ, రాజధాని అని చెప్పుకొచ్చారు. విశాఖ వడ్డించిన విస్తరిలా ఉందని... లా వుంది దోచుకోవడానికే విశాఖ రాజధాని అంటున్నారని మండిపడ్డారు. "గతంలో విజయనగరం వెళ్లిన సమయంలో మీ ప్రాంతానికి రాజధాని వస్తుందని చెప్పగా.. వాళ్ళు మాకు ఈ దోపిడీ తెచ్చే రాజదాని వద్దు అన్నారు" అని టీడీపీ నేత తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఇది నిరూపించారన్నారు. జగన్ సంక్షేమ కార్యక్రమం అంతా బూటకమన్నారు. ఇచ్చేది చాక్లెట్... ఎత్తుకెళ్లేది నక్లెస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కార్యకర్తలు నాలుగేళ్లలో అసంతృప్తితో ఇళ్లకు పరిమితం అయ్యారన్నారు. అయితే పోలీసులు మాత్రం వాళ్ళకంటే ఎక్కువ ఉత్సాహం చూపుతున్నారని మండిపడ్డారు. జగన్‌ను రాష్ట్ర ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజు ముందుందన్నారు. మూడు రాజధానులు అన్న రోజా... చీపురు పుల్ల కూడా జగన్ అమరావతి నుంచి తీసుకెళ్లలేరని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి చెందుతుందని కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు

## కోదండ రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో టిడిపి ఇన్చార్జ్



ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం నాగులవరం గ్రామంలో శుక్రవారం శ్రీ కోదండ రామచంద్ర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యం

వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతోందని ఉపాధి, ఉద్యోగాలు లేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని గణపవరం మండల టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు ఆరోపించారు. పిప్పరలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. ఇందుకూరి మురళీ, ఇందుకూరి మాధ్రాజు, గుండుగోలను బాబూరావు, దొమ్మేటి సూర్యనారాయణ, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



దేశంలో మరోసారి కరోనా కేసులు పెరుగుతుండడం కలవరానికి గురిచేస్తుంది. గత 24గంటల కాలవ్యవధిలో దేశవ్యాప్తంగా మొత్తం 3,098 కేసులు నమోద య్యాయి. మరో వైపు దేశ రాజధాని ఢిల్లీలో రోజువారి కేసుల సంఖ్య 300 దాటింది.

- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం

# శ్రీరామనవమిలో చెదురుమదురు ఘటనలు

- మహారాష్ట్రలో ఒకరి మృతి, కర్ణాటకలో కత్తిపోట్లు, ఇండోర్ మృతులు సంఖ్య 35కు చేరిక



తొమ్మిది రోజుల చైత్ర-నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం దేశవ్యాప్తంగా హిందూ పండుగ రామ నవమిని ఉత్సాహంగా జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా భద్రతా చర్యలు, అప్రమత్తత కారణంగా ప్రశాంత పరిస్థితులున్నా కొన్ని రాష్ట్రాల్లో మత ఘర్షణలు, అవాంతరాలు చోటుచేసుకున్నాయని సమాచారం. పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో ఇప్పుడు శాంతి నెలకొని ఉంది. ఇది రామనవమి ఊరేగింపు సందర్భంగా దాహక నినాదాలు, రాళ్లదాడితో మత ఘర్షణలు, హింసను చూసింది. ఆ ప్రాంతంలో పోలీసు మోహరింపు ఉంది. సంఘటన జరిగిన రహదారి కూడా ట్రాఫిక్ కోసం తెరవ బడింది. హింసాత్మక ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. అల్లరిమూకలను దేశ శత్రువులుగా చూస్తున్నారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసు ఉన్నతాధి కారులతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ ప్రాంతంలో ప్రశాంత త నెలకొనడంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఊరేగింపు ముఖ్యంగా ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేయడానికి అనధికార మార్గంలో సాగిందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ముంబైలోని మల్వానీ ప్రాంతంలో గురువారం రాత్రి రామ నవమి 'శోభ యాత్ర' సందర్భంగా రెండు గ్రూపులు పరస్పరం ఘర్షణకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. హింసా కాండకు సంబంధించి 20 మందికి పైగా పోలీసులు పట్టుకు న్నారు. ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. పాల్గొన్న వారిలో కొంద రు రాళ్లు రువ్వారని ఆరోపించారు. ఇది ప్రజలలో భయాందోళన లను సృష్టించింది. 300 మందికి పైగా గుర్తు తెలియని వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో బుధవారం రాత్రి రెండు వర్గాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణలో పోలీసు బృందంపై దాడి జరిగింది. వారి వాహనాలకు నిప్పు పెట్టారు. ఔరంగాబాద్‌లో రెండు వర్గాల యువకుల మధ్య జరిగిన వాగ్వాదం ఛత్రపతి శంభాజీ నగర్‌గా మార్చబడింది. రామాలయం సమీపంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణతో పరిస్థితిని అదుపు చేసేందుకు సిబ్బంది ప్రయత్నించినప్పుడు దాదాపు 500 మంది గుంపు రాళ్లు, పెట్రోల్ నింపిన బాటిళ్లను విసరడంతో 10 మంది పోలీసులు సహా 12 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. గురువారం. హింసాకాండలో ఓ వ్యక్తి చనిపోయాడు. పోలీసుల కథనం ప్రకారం, జనాలను నియంత్రించడానికి పేల్చిన బుల్లెట్ ఒక వ్యక్తి మరణించాడు. గుజరాత్‌లోని వడోదర నగరంలో రెండు రామ నవమి ఊరేగింపులపై రాళ్లు రువ్వడంతో కొంతమంది గాయపడ్డారు. మొదటి సంఘటన మధ్యాహ్నం ఫతేపురా ప్రాంతంలోని పంజ్రీగర్ మొహల్లా సమీపంలో జరగగా, రెండవది సాయంత్రం సమీపంలోని కుంభర్వాడలో జరిగింది. ఫతేపురాలో రాళ్లు రువ్వినందుకు 24 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఒక వ్యక్తి గాయపడ్డాడు. కుంభరవాడలో కూడా మహిళలు సహా కొంతమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కుంభరవాడ వద్ద దాడికి గురైన ఊరేగింపులో స్థానిక బిజెపి ఎమ్మెల్యే మనీషా వకీల్ పాల్గొన్నారు. కర్ణాటకలోని హాసన్ జిల్లాలో రామనవమి ఊరేగింపు సందర్భంగా రెండు వర్గాల ప్రజల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు కత్తిపోట్లకు గురయ్యారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని బేలేశ్వర్ మహాదేవ్ జులేలాల్ ఆలయంలో బావి కూలిన ఘటనలో మృతుల సంఖ్య 35కి పెరిగింది.

## రాజకీయాల్లో ఉంటా : నితిన్ గడ్కరీ

రాజకీయాల నుంచి వైదొలగాలనే ఉద్దేశం తనకు లేదని లేదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని రత్నగిరిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ స్పష్టత ఇచ్చారు. ఈ విషయంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. తాను రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు వచ్చిన కథనాలను తోసిపుచ్చారు. ఆయన గురువారం ముంబై-గోవా హైవే నిర్మాణ పనులను ఏరియల్ సర్వే చేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి ఈ హైవే నిర్మాణం పూర్తవుతుందని, 2024 జనవరిలో ట్రాఫిక్‌ను అనుమతిస్తామని చెప్పారు. ఈ హైవే నిర్మాణాన్ని 10 ప్యాకేజీలుగా విభజించినట్లు తెలిపారు. వీటిలో సింధుదుర్గ్ జిల్లాలోని రెండు ప్యాకేజీలు 99 శాతం మేరకు పూర్తయ్యా యన్నారు. మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సామంత్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దోమపొగ కాటుకు ఆరుగురు మృతి

దోమల బాధ నుంచి తప్పించుకోవడం కోసం ఉపయోగించే మస్కిటో కాయిల్స్ పొగ వల్ల ఆరుగురు మృతి చెందారు. న్యూఢిల్లీలోని నార్త్‌ఈస్ట్ జిల్లా డీసీపీ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం, శాస్త్రి పార్క్ ప్రాంతంలో నివసిస్తున్న ఓ కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు మస్కిటో కాయిల్స్ నుంచి వచ్చిన కార్బన్ మోనాక్సైడ్ వాయువును పీల్చడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. వీరు రాత్రంతా ఈ కాయిల్స్‌ను పెట్టుకుని, వాటి నుంచి వచ్చిన వాయువును పీల్చినట్లు తెలిపారు. మస్కిటో కాయిల్స్ వల్ల ఇటువంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయి. ధూమపానం చేయడం వల్ల జరిగే నష్టం కన్నా దోమల నిరోధక చక్రాల నుంచి వెలువడే వాయువు వల్ల జరిగే నష్టం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెపుతున్నారు.

## యూపీలో 1-8 వరకు పరీక్షలుండవ్!

ఆర్‌టీఈ చట్టం ప్రకారం, ప్రాథమిక విద్యా మండలి పరిధిలోని యూపీ పాఠశాలల్లో 1-8 తరగతుల విద్యార్థులందరూ నో రిటెన్షన్ విధానంలో భాగంగా పరీక్షలు లేకుండానే తదుపరి తరగతికి ప్రమోట్ అవుతారు. ఈ నిర్ణయం లక్షలాది మంది విద్యార్థులను ప్రభావితం చేస్తుంది. 2022-23 అకడమిక్ సెషన్‌లో ఏ కౌన్సిల్ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రమోషన్‌లు నిలిపివేయడం ఉండదని నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## లొంగొద్దు, పాక్‌కు పారిపో : అమృత్‌పాల్‌కు ఎంపీ సలహా

పరారీలో ఉన్న ఖలిస్థాన్ వేర్పాటువాది అమృతపాల్ సింగ్ లొంగిపోవద్దని, బదులుగా పాకిస్థాన్‌కు పారిపోవాలని లోక్‌సభ ఎంపీ, శిరోమణి అకాలీదళ్ (అమృత్‌సర్) చీఫ్ సిమ్రంజిత్ సింగ్ మాన్ సలహా ఇచ్చారు. అమృత్‌పాల్ లొంగిపోకూడదని, రావి నదిని దాటి పాకిస్థాన్‌కు వెళ్లాలని సిమ్రంజిత్ సూచించారు. 1984లో తాము కూడా పాకిస్థాన్ వెళ్లామని ఆయన చెప్పారు. అమృతపాల్ సింగ్ పాకిస్థాన్‌కు పారిపోవడాన్ని సిక్కు చరిత్ర సమర్థించిందని, ఎందుకంటే అతని ప్రాణాలకు ముప్పు ఉందని, ప్రభుత్వం తమను అణిచివేస్తోందని ఆయన అన్నారు. 1984లో సిక్కు అల్లర్లకు దారితీసిన సంఘటనలను ఆయన వ్యాఖ్యలు గుర్తుచేస్తున్నాయి. జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే, ఇతర ఖలిస్థానీ మిలిటెంట్లను తుడిచిపెట్టడానికి అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆపరేషన్ బ్లూ స్టార్‌కు ఆదేశించారు. ఆమె తర్వాత ఆమె సిక్కు అంగరక్షకులచే హత్యకు గురయ్యారు. ఆమె మరణంపై ఆగ్రహం 1984 సిక్కు ఊచకోతకు దారితీసింది. అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌లోని అకల్ తఖ్త్, భటిండాలోని తఖ్త్ దమ్‌దామా సాహిబ్ లేదా రూప్‌నగర్ జిల్లాలోని ఆనంద్‌పూర్ సాహిబ్‌లోని తఖ్త్ శ్రీ కేష్‌గఢ్ సాహిబ్ వద్ద బైసాకి ఈవ్ ముందు అమృతపాల్ లొంగిపోవచ్చని ఇంటెల్ ఇన్‌పుట్‌లు చెబుతున్నందున సిమ్రంజిత్ ప్రకటన వచ్చింది. పంజాబ్ పోలీసులు మార్చి 18 నుంచి ఖలిస్థానీ వేర్పాటువాది ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ వేట కారణంగా అమృతపాల్ సింగ్ కనీసం నాలుగు వేర్వేరు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌ల్లో ఆశ్రయం పొందవలసి వచ్చింది.

## పంజాబ్ సీఎం కుమార్తెకు 'ఖలిస్థాన్' బెదిరింపు

పంజాబ్ సీఎం మన్ కుమార్తెకు ఖలిస్థాన్ అనుకూల వర్గాల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై శుక్రవారం అమె రికాలోని భారత రాయబార కార్యాల యానికి ఫిర్యాదుచేశారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కుమార్తెకు ఖలిస్థాన్ ప్రో ఖలిస్థాన్ అంశాలు. 'వారిస్ పంజాబ్ దే' చీఫ్, ఖలిస్థాన్ సానుభూతి పరుడు అమృ తపాల్ సింగ్, పంజాబ్‌లోని అతని సహ చరులపై అణిచివేతకు వ్యతి రేకంగా ఖలి స్థాన్ అనుకూల నిరసన కారులు నిర సనల మధ్య మన్ కుమార్తె, సీరత్ కౌర్ మాన్‌కు బెదిరింపు కాల్‌లు వచ్చాయి. నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

## ఢిల్లీలో భారీ వర్షం

శుక్రవారం ఉదయం కురిసిన భారీ వర్షాల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రాంతీయ వాతావరణ సూచన కేంద్రం (ఆర్‌డబ్ల్యూఎఫ్‌సీ) వాతావరణ సూచన ప్రకారం, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ సమీప ప్రాంతాల్లో తేలికపాటి వర్షం/చినుకులు కురిసే అవకాశం ఉంది. గురు, బుధవారాల్లో నగరంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినందున ఢిల్లీ నుంచి జైపూర్‌కు విమానాలు మళ్లించారు.

## నకిలీ వీడియోల యూట్యూబర్‌కు పోలీస్ కస్టడీ

తమిళనాడులో వలస కార్మికులపై దాడులకు సంబంధించిన నకిలీ వీడియోలను ప్రచారం చేసినందుకు అరెస్టయిన బిహార్ యూట్యూబర్ మనీష్ కశ్యప్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విధించబడింది. ఇక్కడి స్థానిక కోర్టు కశ్యప్‌ను గురువారం తన ముందు హాజరుపరిచిన తర్వాత అతనికి పోలీసు కస్టడీ విధించింది. మదురై క్రైం బ్రాంచ్ పోలీసులు కశ్యప్‌పై కేసు నమోదు చేసి బిహార్‌కు చెందిన ప్రత్యేక బృందం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సెల్‌ఫోన్ మరీ ఎక్కువగా వినియోగిస్తున్నారు. సెల్‌ఫోన్ చూస్తూ ఎవరైనా రోడ్డు దాటడం చూస్తే.. బాధేస్తుంది. వ్యామోహం ఎక్కువైంది. సెల్‌ఫోన్‌తో ప్రయోజనాలూ భవిష్యత్తులో భారీగా ఉంటాయి. - మార్టిన్ కూపర్, 'సెల్‌ఫోన్ పితామహుడు'

# ట్రంప్‌పై నేరారోపణ

## అభియోగాలు నమోదైన తొలి మాజీ అధ్యక్షుడు

న్యూయార్క్ - అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాన్‌హాటన్ గ్రాండ్ జ్యూరీ అభియోగాలు మోపింది. ప్రాసిక్యూటర్లు, డిఫెన్స్ లాయర్లు ఈ విషయాన్ని గురువారం చెప్పారు. క్రిమినల్ అభియోగాన్ని ఎదుర్కొంటున్న మొదటి మాజీ అధ్యక్షుడిగా ఆయన అమెరికా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. వైట్‌హౌస్‌ను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఆయన చేసిన యత్నమే ఆయన్ని అమెరికాలో నిందితుడిగా నిలబెట్టింది. ఆయనపై నేరారోపణలు గురువారమంతా కొనసాగాయి. అయితే వివాహేతర లైంగిక వాదనలను నిశ్శబ్దం చేయడానికి 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చేసిన చెల్లింపులపై దర్యాప్తు కేంద్రీకృతమై ఉంది. వచ్చేవారం ప్రారంభంలో జరిగే ట్రంప్ లొంగుబాటుకు తాము కృషి చేస్తున్నామని ప్రాసిక్యూటర్లు తెలిపారు. నేరారోపణ జరిగినప్పుడు జైలు శిక్షను అనుభవించాలనుకుంటున్నారా లేదా అని వారు చెప్పలేదు. ట్రంప్ వ్యాపారం, రాజకీయ, వ్యక్తిగత వ్యవహారాలపై సంవత్సరాల పరిశోధనల తర్వాత



ఈ నేరారోపణ అసాధారణమైన పరిణామం. జాతీయ అధ్యక్ష రేసులో స్థానిక జిల్లా అటార్నీ కార్యాలయాన్ని ఇంజెక్ట్ చేసింది. లోతైన రాజకీయ విభజనల సమయంలో వచ్చినప్పుడు ఆరోపణలు చాలాకాలం పాటు జవాబుదారీతనం. ట్రంప్ లాగా డెమొక్రాటిక్ ప్రాసిక్యూటర్ రాజకీయ ప్రయోజనాల కోసం రిపబ్లికన్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు భావించే వారి ద్వంద్వ దృక్పథాలను పునర్నిర్మించడానికి బదులుగా బలోపేతం అయ్యే అవకాశం ఉంది. మాన్‌హట్టన్ జిల్లా అటార్నీ కార్యాలయ ప్రతినిధి నేరారోపణను ధ్రువీకరించారు. లొంగిపోవడాన్ని సమన్వయం చేయడానికి ప్రాసిక్యూటర్లు ట్రంప్ రక్షణ బృందానికి చేరుకున్నారని చెప్పారు. ట్రంప్‌ను శుక్రవారం లొంగిపోవాల్సిందిగా కోరారు. అయితే భద్రతా సన్నాహాలు చేస్తున్నందున సీక్రెట్ సర్వీస్‌కు అదనపు సమయం అవసరమని ఆయన న్యాయవాదులు చెప్పారు. 2016లో ట్రంప్ రాజకీయాలపై దర్యాప్తు బృందం కేంద్రీకృతమైంది. అశ్లీల నటుడు స్టార్మీ డేనియల్స్ మరియు మాజీ ప్లేబాయ్ మోడల్ కరెన్ మెక్‌డౌగల్‌లకు చెల్లించిన డబ్బును నెలల తరబడి ప్రాసిక్యూటర్లు పరిశీలించారు. మాజీ అధ్యక్షుడు గురువారం తన ఫ్లోరిడా ఎస్టేట్‌లోని మార్-ఎ-లాగోలో ఉన్నారు. మాజీ అధ్యక్షుడు వేలిముద్రలు సేకరించాల్సి రావడం దేశంలో ఉత్కంఠకు దారితీస్తోంది.

### శాంతి మార్గం చూడండి: తైవాన్ మాజీ అధ్యక్షుడు మా

తైపీ - తైవాన్, చైనా యుద్ధాన్ని నివారించడానికి సాధ్యమైన ప్రతిదాన్ని చేయాలని. శాంతిని నిర్ధారించడం ఇరుపక్షాల నాయకుల బాధ్యతని తైవాన్ మాజీ అధ్యక్షుడు మా యింగ్-జియో గురువారం చైనా సీనియర్ అధికారితో అన్నారు.

మావో జెడాంగ్ కమ్యూనిస్టుల చేతిలో అంతర్యుద్ధంలో ఓడిపోయిన రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రభుత్వం 1949లో తైవాన్‌కు పారిపోయిన తర్వాత మాజీ లేదా తైవాన్ అధ్యక్షుడు మొదటిసారిగా చైనాకు సోమవారం వచ్చారు. సెంట్రల్ చైనీస్ నగరం వుహాన్‌లో చైనా తైవాన్ వ్యవహారాల కార్యాలయ అధిపతి సాంగ్ టావోను కలిసిన మా మాట్లాడుతూ, శాంతియుత, స్థిరమైన సంబంధాల అభివృద్ధిని కొనసాగించడం అవసరమని చెప్పారు. రెండు పక్షాలు మార్పును ప్రోత్సహించాలని, ఒకరికొకరు సహకరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తైపీ, బీజింగ్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఉన్న సమయంలో మా చైనాను సందర్శిస్తున్నారు, చైనా సైనిక, దౌత్యపరమైన ఒత్తిడిని పెంచి, ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించే ద్వీపాన్ని చైనా సార్వభౌమత్వాన్ని అంగీకరించేలా బలవంతం చేయడానికి ప్రయత్నిస్తోంది.

### రెచ్చగొడుతున్న చైనా: భారత్ సరిహద్దులపై అమెరికా

వాషింగ్టన్ - భారత్-చైనా సరిహద్దు వెంబడి బీజింగ్ తీసుకుంటున్న కొన్ని చర్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని వైట్ హౌస్ ఉన్నతాధికారి ఒకరు పునరుద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడికి డిప్యూటీ అసిస్టెంట్, ఇండో-పసిఫిక్ కోఆర్డినేటర్, వాషింగ్టన్ ఆధారిత థింక్ ట్యాంక్‌తో మాట్లాడుతూ అమెరికాకు భారత్ అంతర్భాగం కాదని, ఎప్పటికీ అలా ఉండదని అన్నారు. అంటే సన్నిహిత భాగస్వాములుగా ఉండలేమని. అలా సన్నిహితంగా ఉండాలంటే అనేక విషయాల్లో ఇచ్చిపుచ్చుకోవడాలుండాలని అర్థం చేసుకోదవాలని అన్నరు.

### ప్రపంచ బ్యాంకు చీఫ్ అజయ్ బంగా



వాషింగ్టన్ - భారతీయ-అమెరికన్ వ్యాపారవేత్త అజయ్ బంగా ప్రపంచ బ్యాంక్ తదుపరి అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఆయనకు పోటీగా మరో నామినీ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమే! బంగాను అధికారికంగా నియమించే ముందు ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బోర్డు ఇంటర్వ్యూ చేస్తుంది. అధ్యక్షుడు జో బైడెన్ ప్రపంచ బ్యాంకుకు నాయకత్వం వహించడానికి బంగాను ఫిబ్రవరిలో నామినేట్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి బంగా మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు ఆర్థిక సంస్థ తెలిపింది.

### ఫెర్రీ అగ్నిప్రమాదం: 29 మంది ఆహుతి



మనీలా - ఫిలిప్పీన్స్‌లో జరిగిన ఫర్రీ అగ్నిప్రమాదంలో 29మంది సజీవదహనమాయ్యరు. వారిలో ఆరు నెలల శిశువు కూడా ఉంది. ఫెర్రీ దిగువ డెక్‌లోని ఎయిర్ కండిషన్డ్ క్యాబిన్లలో చాలామంది ప్రయాణికులు నిద్రిస్తున్నప్పుడు దక్షిణ ద్వీపం బసిలన్‌లో బుధవారం రాత్రి 11 గంటలకు (1500 జీఎంటీ) ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇందుకు కారణాలు తెలియరాలేదు. ఫెర్రీలో ఉన్న వ్యక్తుల సంఖ్యకు సంబంధించి వివాదాస్పద గణాంకాలు ఉన్నాయి, అధికారులు ఓవర్‌లోడ్ చేయలేదని చెప్పారు. 36 మంది సిబ్బంది సహా 225 మందిని రక్షించినట్లు కోస్ట్ గార్డ్ తెలిపారు. ముగ్గురు పిల్లలు సహా పదకొండు మంది కాలుతున్న ఓడ నుంచి దూకి మునిగిపోయారు, అయితే 18 మంది మంటల్లో మరణించారని గవర్నర్ హడ్జిమాన్ హతమాన్ సల్లిమాన్ తెలిపారు.

### పాక్‌లో హిందూ డాక్టర్ హత్య

కరాచీ -కరాచీ మునిసిపల్ కార్పొరేషన్ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ బీర్బల్ గెనాని పాకిస్థాన్‌లోని లియారీ ఎక్స్‌ప్రెస్‌వే సమీపంలో కారులో ప్రయాణిస్తున్నప్పుడు కాల్చి చంపారు. అతని సహాయకుడు డాక్టర్ ఖురత్-ఉల్-ఐన్ గాయపడ్డారు. ఈ దాడిని లక్ష్యంగా చేసుకున్న హత్యగా అనుమానిస్తున్నారు మరియు ఈ నెలలో పాకిస్థాన్‌లో హిందూ వైద్యుడిపై దాడి చేయడం ఇది రెండవ కేసు.

### సెంట్రల్ చిలీలో భూకంపం

సెంట్రల్ చిలీ తీరంలో 10 కిలోమీటర్ల పరిధిలో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం గురువారం రాత్రి 11:03కి సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ నివేదించింది. భూకంపం తీవ్రత ఉన్నప్పటికీ, ఎటువంటి మరణాలు సంభవించలేదు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.



### పాక్‌లో దేశద్రోహ చట్టం కొట్టివేత

లాహోర్ - వలసపాలన నాటి రాజద్రోహ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధమని లాహోర్ హైకోర్టు ప్రకటించి కొట్టివేసింది. ఇది పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తుందని పేర్కొంది. చట్టం ప్రభుత్వం మరియు రాష్ట్రంపై విమర్శలను క్రిమినల్ నేరంగా చేసిందని కోర్టు అభిప్రాయపడింది. జైలు శిక్ష లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది. ఇది 1870లో బ్రిటీష్ వలస పాలకులు చేసిన చట్టం.

### ఆఫ్రికాలో కొత్త వైరస్

#### ముగ్గురి మృతి

ఆఫ్రికాలోని బురుండిలోని ఒక చిన్నపట్టణంలో కొత్త రకం వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఇది స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. ఈ వైరస్ సోకిన వారి ముక్కు నుంచి తీవ్రంగా రక్తస్రావం జరిగి కొన్ని గంటల్లోనే మరణిస్తున్నారు. బజిరో ప్రాంతంలో వైరస్ సోకి రక్తస్రావం జరిగిన 24 గంటల్లోపే ముగ్గురు మృత్యువాత పడ్డారు. దీని బారిన పడిన వారిలో జ్వరం, తలనొప్పి, నీరసం, వాంతులు వంటి లక్షణాలు కన్పిస్తున్నాయి. ఈ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోంది. వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో దీన్ని నియంత్రించడానికి ప్రభుత్వం పట్టణంలోని ప్రజలంతా క్వారంటైన్‌లో ఉండాలని సూచించింది.

పసుపు పంట కోసం ఎంచుకున్న భూమిని లోతుగా దున్నుకోవాలి. ఇలా దున్నుకోవడం వల్ల నేల వదులుగా మారి పసుపుగడ్డ ఉరడానికి అనువుగా ఉంటుంది. అలాగే కలుపు విత్తనం చాలా వరకు నాశనం అవుతుంది.



# తేనెటీగలతో కాసులవర్షం

ఒకప్పుడు అడవుల్లో, భారీ చెట్ల వద్ద మాత్రమే దొరికే తేనె ఇప్పుడు వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమగా మారుతున్నది. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడం, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఈ 'బీ కీపింగ్' (తేనెటీగల పెంపకం) కాసుల వర్షం కురిపిస్తున్నది. ఒక్కసారి పెట్టుబడి పెట్టి.. అనువైన స్థలంలో మొదలుపెడితే క్రమం తప్పకుండా మంచి ఆదాయం వస్తుంది. ఓ వైపు జీవ వైవిధ్యాన్ని, పర్యావరణాన్ని జీవవంతం చేస్తూ ఉపాధి పొందుతూనే.. మరో వైపు పంటలకు ప్రాణం పోస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తేనెటీగల పెంపకం రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఉద్యానవన పంటలైన నువ్వులు, ఆవాలు, కుసుమ, కంది పంట చేలల్లో తేనెటీగల పెట్టెలను అమర్చుకొని అధిక లాభాలు సేకరించవచ్చు. ఒక ఎకరం పంటలో సుమారు ఐదు బాక్సులు ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక్కో బాక్సు నుంచి 4 కేజీల తేనె వస్తుంది. ఒక ఎకరా పంటలో 5 బాక్సులు అమర్చినట్లయితే 20 కిలోల తేనెను సేకరించవచ్చు. ప్రస్తుతం స్వచ్ఛమైన తేనె కిలోకు 450 నుంచి 500 పలుకుతుండగా, 20 కిలోల తేనెకు 9వేల నుంచి 10వేలు పొందవచ్చు. కాగా, మార్కెట్‌లో తేనెటీగల బాక్సు ధర 7500 ఉంటుంది. ఒక్కో బాక్సులో 50 వేల నుంచి లక్ష దాకా తేనెటీగలు ఉంటాయి.





తెలుసుకుందాం..

## ఉల్లిలో పురుగు నివారణకు చర్యలు

తామర పురుగులు : ఇవి ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల తెల్లటి మచ్చలేర్పడుతాయి. ఆకులు, కాడలపై ఊదా రంగు మచ్చలు వస్తాయి. నివారణకు లీటర్ నీటికి డై మిథోయేట్ లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ., మాంకోజెబ్ 3 గ్రాములు కలిపి 10 రోజుల్లో 3 సార్లు పిచికారీ చేయాలి. పచ్చపురుగు : ఉల్లిలో ఆకు తినే పచ్చ పురుగు నివారణకు లీటర్ నీటికి కార్బరిల్ 3 గ్రాములు లేదా ప్రొఫినోఫాస్ 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు : ఆకులపై ఊదా రంగు మచ్చలు ఏర్పడి ఆకులు ఎండిపోతాయి. వాతావరణంలో తేమ ఎక్కువైనప్పుడు తెగులు ఉధృతి ఎక్కువవుతుంది. దీని నివారణకు లీటర్ నీటికి మాంకోజెబ్ 3 గ్రాములు లేదా క్లోరోథలోనిల్ 2.5 గ్రాములు లేదా కార్బండిజమ్, మాంకోజెబ్ కలిపిన మందు 2 గ్రాముల చొప్పున కలిపి స్ప్రే చేయాలి. బోట్రైటిస్ : నులి పురుగుల వల్ల ఇది సోకుతుంది. దీని నివారణకు లీటర్ నీటికి పెసిలియోమైసిస్ 10 ఎం.ఎల్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

జాగ్రత్తలు

## ఉల్లి నారు నాటే పద్ధతి, పెంపకం.. విత్తే విధానమిదే..

ఉల్లినారు నాటేందుకు ముందుగా రెండు, మూడు సార్లు దుక్కి దున్ని పొలాన్ని చదును చేయాలి. 30 సెంటీమీటర్ల ఎడంలో బోదెలు వేసి రెండు వైపులా నారు నాటుకోవాలి. నారుమడిలో విత్తనాన్ని పలుచగా వరుసలలో పోయాలి. నారుకుళ్లు తెగులు సోకకుండా పది రోజులకోసారి లీటర్ నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా మెటలాక్సిల్ లేదా మాంకోజెబ్ 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. నారు పెరుగుదల దశలో రసం పీల్చే పురుగు ఆశించకుండా కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు నారుమడిలో చల్లి నీరు పెట్టాలి. నేలలు ఉల్లి సాగుకు నీరు నిల్వని సారవంతమైన మెరక నేలలు అనుకూలం. ఉప్పు, చౌడు, క్షారత్వం, నీరు నిల్వ ఉండే నేలలు పనికిరావు.

# వేసవిలో మూగజీవాలపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి..!

మే నెల ప్రారంభం కావడానికి ఇంకా సమయం ఉంది. అప్పుడే ఎండలు దంచి కొడుతున్నాయి. పగటిపూట వేడిగాలులకి భయపడి జనాలు బయటకు వెళ్లడం లేదు. అంతేకాదు వేడి కారణంగా పంటలు కూడా ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితిలో జంతువులకి మేత లభించక అల్లాడుతున్నాయి. ఎండ వేడికి తట్టుకోలేక హీట్ స్ట్రోక్‌కు గురవుతున్నాయి. పెరిగిన ఎండల నుంచి జంతువులని రక్షించడానికి రైతులు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుందాం. దేశంలోని పలు ప్రాంతాల్లో వేడిగాలుల దృష్ట్యా పశుసంవర్ధక శాఖ రైతులకి పలు సూచనలు చేసింది. జంతువులు హీట్ స్ట్రోక్ గురైనట్లు తెలుసుకోవడానికి కొన్ని లక్షణాల గురించి తెలిపింది. వాటి ప్రకారం జంతువులకి తీవ్రమైన జ్వరం ఉంటే అవి వేడి స్ట్రోక్‌కు గురైనట్లు అర్థం చేసుకోవాలి. దీంతో పాటు జంతువు నోరు నుంచి ద్రావం కారడం, మేత మేయకపోవడం, చురుకుగా ఉండకపోవటం, ఎక్కువ నీరు తాగకపోవడం, మూత్రవిసర్జన ఆగిపోవడం మొదలైన లక్షణాలు ఉంటాయి. రైతులు 6 చర్యలు తీసుకోవడం ద్వారా పశువులు ఎండదెబ్బకి గురికాకుండా కాపాడుకోవచ్చు. జంతువులను వెంటిలేషన్ ఉన్న గృహంలో లేదా చెట్ల కింద మాత్రమే ఉండే విధంగా చూసుకోవాలి. మొత్తానికి ఎండ తగలకుండా చూసుకోవాలి. జంతువులు ఉండే గది కిటికీలకి గోనె సంచులని నీటిలో ముంచి కట్టాలి. తరచుగా వాటిని నీటితో తడుపుతూ



ఉండాలి. దీనివల్ల వేడి గాలి లోపలికి రాకుండా ఉంటుంది. జంతువుల గృహంలో, ఫ్యాన్ లేదా కూలర్ ఉపయోగించాలి. వేడి కారణంగా జీవులకు నాలుగు, ఐదుసార్లు చల్లటి నీరు ఇవ్వాలి. పశువులకు రోజుకు రెండుసార్లు చల్లటి నీటితో స్నానం చేయించడం ద్వారా అవి వేడిగాలుల నుంచి ఉపశమనం పొందుతాయి. జంతువులను ఉదయం, సాయంత్రం ఆలస్యంగా మేతకు పంపాలి. జంతువులు హీట్‌స్ట్రోక్ గురైతే ఒక్కసారి వైద్యుడికి చూపించాలి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

వెంకటేశ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకుడు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతుంది. చిత్ర ప్రధాన తారాగణం పాల్గొంటున్నారు.





14

యష్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను ఏప్రిల్ 14న అనౌన్స్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు గ్రాండ్ ఈవెంట్‌ను కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



## బాలీవుడ్ ఇండస్ట్రీలో విలువలు లేవు..

పెళ్లి తర్వాత ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన కాజల్ అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీగా గడుపుతుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ బాలీవుడ్ ఇండస్ట్రీపై చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న కాజల్ దక్షిణాది సినిమాలు వర్సెస్ బాలీవుడ్ అనే టాపిక్‌పై స్పందించి.. బాలీవుడ్‌లో నైతికత లోపించింది. దక్షిణాదిలో ఉన్న విలువలు బాలీవుడ్‌లో లేవని తెలిపింది. టాలెంట్ ఉంటే దక్షిణాది ప్రేక్షకులు తప్పకుండా అంగీకరిస్తారని కాజల్ వెల్లడించింది. తను పుట్టి పెరిగింది ముంబాయి నగరమే అయినా తన కెరీర్ మొదలైంది మాత్రం హైదరాబాద్‌లోనేనని చెప్పింది. దక్షిణాది ఇండస్ట్రీలో స్నేహపూర్వక వాతావరణం ఉంటుందని, అక్కడ అద్భుతమైన దర్శకులు, టెక్నీషియన్లు ఉన్నారని తెలిపింది. దక్షిణాది నుంచి మంచి కంటెంట్ వస్తుందని కొనియాడింది.



## బలగం సినిమాకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు

ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వం వహించిన బలగం సినిమా మొదటి రోజు నుంచి పాజిటీవ్ రివ్యూలు తెచ్చుకుని ఇప్పటికీ మంచి ప్రదర్శనను కొనసాగిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా రెండు ఇంటర్నేషన్‌ల అవార్డులను గెలుచుకుంది. బలగం సినిమా తాజాగా లాస్ ఏంజిల్స్ సినిమాటోగ్రఫీ అవార్డులు అందుకుంది. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ సినిమాటోగ్రఫీ కేటగిరీల్లో రెండు అవార్డులను గెలుచుకుంది. ఈ విషయాన్ని వేణు స్వయంగా సోషల్ మీడియాలో వెల్లడించాడు. నా బలగం సినిమాకు ఇది మూడో అవార్డు. ప్రపంచ వేదికపై బలగం మెరిస్తుంది. ప్రతిష్టాత్మక లాస్ ఏంజిల్స్ సినిమాటోగ్రఫీ అవార్డును గెలుచుకున్నందుకు మా సినిమాటోగ్రాఫర్ ఆచార్య వేణుకు అభినందనలు అని ట్విట్టర్‌లో ఫోటోలు పంచుకున్నాడు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## సన్‌రైజర్స్ తొలి పోరులో కెప్టెన్‌గా భువనేశ్వర్

ఐపీఎల్ 16వ సీజన్ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. రెగ్యులర్ కెప్టెన్ ఎయిడెన్ మార్క్మ్ మొదటి పోరుకు అందుబాటులో లేకపోవడంతో భువనేశ్వర్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. తాజా సీజన్‌లో హైదరాబాద్ తొలి పోరులో ఆదివారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ప్రస్తుతం మార్క్మ్ దక్షిణాఫ్రికా తరపున నెదర్లాండ్స్‌తో వన్డే సిరీస్ ఆడుతుండగా.. అది ముగియగానే నేరుగా జట్టుతో కలువనున్నాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| పంజాబ్ x కేకేఆర్ | లక్నో x ఢిల్లీ |
| (సా.3.30 నుంచి) | (రా.7.30 నుంచి) |

# కోహ్లీ కల నిజమవుతుంది.. ప్లే ఆఫ్స్‌కు వెళ్లేది ఈ జట్లే..



టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ ట్రోఫీ కల ఈసారి నిజమవుతుందని కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతేకాదు ఈ ఏడాది ఆర్సీబీతో పాటు చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ టీమ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరతాయని జోస్యం చెప్పాడు. 'ఐపీఎల్ ట్రోఫీ గెలవాలనే విరాట్ కోహ్లీ కల ఈసారి నిజమవుతుంది. ఎందుకంటే..? ఈ సీజన్‌లో మిగతా జట్ల కంటే ఆర్సీబీ బౌలింగ్ యూనిట్ పటిష్టంగా ఉంది. కోహ్లీతో పాటు కెప్టెన్ ఫ్లాఫ్ డూప్లెసిస్ పరుగులు సాధిస్తే ఆ జట్టు చాంపియన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి'అని ఈ స్టార్ కామెంటేటర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో అదృష్టం కలిసిరాని జట్టు ఏదైనా ఉందంటే అనది ఆర్సీబీనే. విరాట్ కోహ్లీ, ఏబీ డివిల్లియర్స్, క్రిస్ గేల్, డేల్ స్టెయిన్ వంటి స్టార్లు ఉన్నా కూడా పదిహేను సీజన్లలో ఒక్కసారి కూడా చాంపియన్ కాలేకపోయింది. కీలక ఆటగాళ్లు రాణించడంతో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్ చేరింది. కానీ, ఆఖరి మెట్టుపై తడబడి కప్పు చేజార్చుకుంది. అయితే.. ఈసారి డాషింగ్ బ్యాటర్ ఫిన్ అలెన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, రజత్ పాటిదార్‌తో బ్యాటింగ్ విభాగం బలంగా ఉంది. వనిందు హసరంగ, సిరాజ్, హేజల్‌వుడ్, హర్షల్ పటేల్ వంటి ఆటగాళ్లతో బౌలింగ్ యూనిట్ పటిష్టంగా కనిపిస్తోంది. దాంతో, ఈసారైనా తమ జట్టు కప్పు కొట్టాలని ఆర్సీబీ ఫ్యాన్స్ అంతా కోరుకుంటారు. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టుతో ఏప్రిల్ 2న ఆర్సీబీ తొలి మ్యాచ్ ఆడనుంది.

# ఇంటింటికి తెలుగు దేశం

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని పాండురంగాపురం నాలుగో డివిజన్లో సభ్యత్వ నమోదు చేస్తూ కరపత్రాలు పంచడం జరిగింది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 1982 మార్చి 29వ తారీఖున స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 9 నెలలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అధికారం చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన నాయకుడు నందమూరి తారకరామారావు అలాంటి బాటలోనే జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆరోగ్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదుని ప్రపంచ పటంలోనే ఒక గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో నగర కోఆర్డినేటర్ వడ్డం విజయ్ ఆధ్వర్యంలో డివిజన్ కోఆర్డినేటర్ హరి మహిళా నాయకురాలు సొలం లావణ్య నిర్మల జిల్లా నాయకులు గుత్తా సీతయ్య ఖమ్మం నగర నాయకులు ప్యారిస్ వెంకన్న గుడిపూడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర టీడీపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశం మేరకు మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏ.కే గంగాధర్ రావు గారి పిలుపు మేరకు మెదక్ నియోజకవర్గము లోని చిన్న శంకరంపేట మండలంలో మిర్జాపల్లి గ్రామంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి.సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు.నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో అధికారంలోకి వస్తాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్,రాజ మల్లు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి పాలనలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి"

సీఎం జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరోగమనంలో పయనిస్తుందని పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నాడు బొల్లాపల్లి మండలంలోని మూగచింతలపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక అధ్యక్షతన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జీ.వి ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి జగన్ రెడ్డి అరాచక పాలన తీవ్ర సంక్షోభానికి దారితీస్తుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.



తెలుగుదేశం పార్టీ ఇంటింటి లో భాగం కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని మాచర్ల గ్రామంలో కార్యక్రమం మొదలు పెట్టినాము ఈ సందర్భంగా కల్వకుర్తి కోఆర్డినేటర్ వ్యాధిలాల్ అడ్వకేట్ గారు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి ప్రజలకు చేసిన పనులు అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్ కార్డులు అన్ని ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు ప్రజలకు వివరిస్తూ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయం చేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఏ ఇంటింటి కార్యక్రమానికి అందరూ ప్రతి గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దలు అందరు కలిసి రావాలని కోరుచున్నాను అందరం ఒకరికి ఒకరు కలిసి పని చేస్తే పార్టీ ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు ఏం తిమ్మయ్య ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి కాజా సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ ఎస్ రమేష్ బాబు అయ్యన్నపాత్రుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈరోజు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని పాండురంగాపురం 4 వ డివిజన్ లో సభ్యత్వ నమోదు చేస్తూ కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెం విజయ్, హరికృష్ణ శౌలం లావణ్య, నిర్మల, గుత్తా సీతయ్య, ప్యారిస్ వెంకన్న, గుడిపూడి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేని వ్యవస్థను నిర్మిద్దాం: వేగేశన



బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమం లో భాగంగా నేడు కర్లపాలెం మండలం లోని పేరలి గ్రామంలోని తూర్పుయాదవపాలెం లో నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ మన బాపట్ల నియోజకవర్గ ప్రజలకు అండగా మా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ అందరికి చేరువ అయిన విషయం అందరికి విదితమే. నేడు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేను మీ ఆశీస్సులు కోరుతూ మీ ముందుకు వచ్చిన నన్ను మీ కుటుంబ సభ్యుడిలా భావించి ఆదరించాలని కోరుతున్నాను. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని నన్ను ఎన్నుకొంటే.అవినీతి, లంచాలకు తావులేని వ్యవస్థ లను నిర్మించి కలిసికట్టుగా మన బాపట్ల ను అభివృద్ధి చేసుకొందాం. పెరలి గ్రామాన్ని తెలుగుదేశం అడ్డాగా చేసి భారీ మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పెరలి గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి అండగా నిలుస్తున్నామని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు ఏపురి భూపతి రావు, పేరలి గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి రాజా, ప్రధాన కార్యదర్శి మద్దిబోయిన చిట్టిబాబు, మద్దిబోయిన బులయ్య, జోగి రాజేష్ ఆవుల కొనయ్య తదితరులు పాల్గొన్నారు.